TIMES OF VARTHA (18-08-2025)_times of varha main (13-2).qxd 8/18/2025 6:32 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ సోమవారం, 18 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 19 పేజీలు 08 వెల : 6/-


# ప్రమాదంలో రాజ్యాంగం..

- ఈసీతో కలిసి కుతంత్రాలు
- వారి కుట్రను ఇండియా బ్లాక్ అనుమతించదు
- ప్రజలు ఐక్యంగా ఉండాలి :
- బీహార్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర'ను ప్రారంభించిన రాహుల్ గాంధీ



**పాట్నా :** పేదలకు ఉన్న ఏకైక శక్తి వారి ఓటు అనీ, అది కూడా చోరీకి గురవుతున్నదని బీజేపీ టార్గెట్‌గా కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. బీహార్‌లోని సాసారం నగరంలో 'ఓటర్ అధికార్ యాత్ర'ను ఆయన ప్రారంభించారు. బీహార్‌లో ఎన్నికల సంఘం (ఈసీ) చేపట్టిన ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా రాహుల్ ఈ నిరసన ర్యాలీని చేపట్టారు. 16 రోజుల పాటు జరిగే ఈ యాత్ర సెప్టెంబర్ 1న పాట్నాలో ర్యాలీతో ముగుస్తుంది. ఈ యాత్ర బీహార్‌లోని మొత్తం 25 జిల్లాలను కవర్ చేస్తూ 1300 కిలో మీటర్లు సాగనున్నది. ఈ యాత్రలో ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, బీహార్ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆర్జేడీ కీలక నేత తేజస్వీ యాదవ్, సీపీఐ(ఎం-ఎల్) లిబరేషన్ నాయకులు దీపాంకర్ భట్టాచార్య వంటి ఇండియా బ్లాక్ నేతలు పాల్గొన్నారు. ఇప్పటికే 'ఓట్ చోరీ' పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆందోళనలను నిర్వహించిన విషయం విదితమే. ఈ ప్రారంభోత్సవ సభలో రాహుల్ ప్రసంగించారు. బీజేపీ రాజ్యాంగాన్ని బలహీనపరుస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో విజయాలను సాధించటానికి అవకతవకలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. " లక్షలాది మంది ఓటు హక్కును తొలగించటానికి బీజేపీ ఓటర్లను అణచివేస్తున్నది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ ద్వారా ఓటర్ల జాబితాలను మార్చటం వంటి సందేహాస్పదమైన పద్ధతులను ఉపయోగిస్తున్నది. రాజ్యాంగం ప్రమాదంలో ఉన్నది. పేదలకు ఉన్న ఏకైక శక్తి వారి ఓటు. అది కూడా చోరీకి గురవుతున్నది" అని రాహుల్ అన్నారు. ఇలాంటి వ్యూహాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసీతో కలిసి బీజేపీ ఎన్నికల్లో ఓట్లను దొంగిలిస్తోందనీ, ఇప్పుడిది ప్రపంచం మొత్తానికీ తెలుసు అని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లను దొంగిలించటానికి, వారి కుట్రలో విజయం సాధించటానికి ఇండియా బ్లాక్ అనుమతించబోదని చెప్పారు. ఓట్ల చోరీ ఆరోపణలపై ఈసీ తన నుంచి అఫిడవిట్ కోరిందనీ, బీజేపీ నేతలు కూడా ఇదే విధమైన ఆరోపణలు చేస్తే మాత్రం ఈ ప్రస్తావనను తీసుకురాలేదని రాహుల్ అన్నారు. బీజేపీ, ఆరెస్సెస్‌లు రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నాయనీ, ఇది రాజ్యాంగాన్ని కాపాడటానికి జరుగుతున్న పోరాటమని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లను దొంగిలిస్తున్నారనీ, బీహార్‌లో ఓట్లను దొంగిలించడానికి ఎస్ఐఆర్ ద్వారా ఓటర్లను తొలగించి, చేర్చడమే వారి కుట్ర అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. లోక్‌సభలో ఇండియా బ్లాక్ సత్తా చాటిందనీ, మహారాష్ట్రలో ఎగ్జిట్‌పోల్స్ సర్వేలోనూ ఇండియా బ్లాక్ విజయం సాధిస్తుందని చెప్పాయని, కానీ నాలుగు నెలల్లో కోటి మందికి పైగా ఓటర్లు చేరటంతో బీజేపీ గెలిచిందని చెప్పారు. ఓటర్లను చేర్చిన నియోజకవర్గాల్లో బీజేపీ విజయం సాధించిందని అన్నారు. కర్నాటకలోని ఒకే నియోజకవర్గంలో లక్షకు పైగా ఓట్లు తారుమారయ్యాయని దర్యాప్తులో తేలిందనీ, ఓటర్లను మోసం చేశారని రాహుల్ ఆరోపించారు. ఈ యాత్రను ఆయన ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోరాటంగా, రాజ్యాంగ విలువలను కాపాడే ఉద్యమంగా అభివర్ణించారు. ప్రజలు తమ ఓటు హక్కులను కాపాడుకోవాలని రాహుల్ పిలుపునిచ్చారు.

## బీసీలు ఒక్కటిగా పోరాడి 2028లో రాజ్యాధికారం అందుకుంటాం



- రేవంత్ రెడ్డి బిసి రిజర్వేషన్లు సాధిస్తే పదవికి రాజీనామా చేస్తా
- బీసీలను మోసం చేయడంలో బిజెపి, టిఆర్ఎస్ లు సైతం అదే తంతు
- కామారెడ్డి గంప గోవర్ధన్ సీటు కేసీఆర్ లాగేసుకున్నాడు
- 2028లో మా ఓట్లు.. మా సీట్లు నినాదతో బీసీలదే అధికారం

5లో..

## 23న పిఎసి భేటీ..

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
రిజర్వేషన్లపై వెనుకబడిన కులాల వారికి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే అంశంపై చర్చించేందుకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాజకీయ వ్యవహారాల సలహా సంఘం (పిఏసి) సమావేశం ఈ నెల 23న నిర్వహించాలని ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ నిర్ణయించారు. ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మహేష్ కుమార్ గౌత్, రాష్ట్ర రవా ణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఏఐసిసి నాయకు డు, మాజీ ఎంపి హనుమంతరావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు అనేక అంశాలపై చర్చించినప్పటికీ ప్రధానంగా బిసి రిజర్వేషన్లపైనే చర్చించారని తెలిసింది. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వా తే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళతామని గతంలో సిఎం రేవంత్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే రిజర్వేషన్ల విషయంలో కేంద్రం తేల్చేంత వరకూ ఆగలేమని, సెప్టెంబర్ నెలాఖరులోగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు గడువు విధించిన విషయంపైనా వారు చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సకాలంలో నిర్వహించకపోతే మళ్లీ కోర్టులో పిటిషన్లు దాఖలవుతాయని వారు భావించారు. కాగా 23వ తేదీన పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీ భవన్‌లో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పిఏసి) సమావేశాన్ని నిర్వహించి చర్చిద్దామని వారు నిర్ణయించారు. అందరి అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాతే పక్కా ప్రణాళికతో ముందుకెళదామని వారు నిర్ణయించినట్లు తెలిసింది.

## ఎన్‌డిఎ ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్



**న్యూఢిల్లీ:** ఉప రాష్ట్రపతి పదవి ఎన్నికకు ఎన్‌డిఎ అభ్యర్థిగా మహారాష్ట్ర గ వర్నర్ సిపి.రాధాకృష్ణన్ ను ఎంపిక చేశారు. ఈ విషయాన్ని బిజెపి వర్గా లు ఆదివారం రాత్రి ప్ర కటించాయి. ఎన్‌డిఎ అభ్యర్థి ఎవరవుతారనే అంశంపై నెలరోజులు గా తీవ్ర ఉత్కంఠ నెలకొని ఉంది. ఆదివారం బి జెపి పార్లమెంటరీ పా ర్టీ సమావేశంలో సిపి రాధాకృష్ణన్ ఈ పదవికి అభ్యర్థిగా ఎంపిక చే సినట్లు, ఆయన ఎన్‌డిఎ తర ఫు అభ్యర్థి అవుతారని సమావేశం తరువాత బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ప్రకటించారు. ఇప్పటికే ఎన్‌డిఎలో మిత్రపక్షాల నుంచి ఉప రాష్ట్రపతి పదవికి అభ్య ర్థి ఎంపిక నిర్ణయాధికారం బిజెపికి వదిలిపెట్టిన దశలో, ఇప్పుడు బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఇప్పుడు మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్న రాధాకృష్ణన్ తమిళనాడుకు చెందిన వారు. రెండుసార్లు ఎంపి అయ్యా రు. ఇక సిపి రాధాకృష్ణన్ పేరు ఖరారు కావడంతో మంగళవారం ఎన్‌డిఎ పార్లమెంట రీ పార్టీ సమావేశానికి పిలుపు నిచ్చారు. ఆ రోజున సిపి కూడా హాజరవుతారు. ఎన్‌డిఎ మిత్రపక్షాల నాయకులు కూడా వస్తారని వెల్లడైంది. సిపినే ఈ పదవికి ఎంపిక అవుతారని ముంబైలో ఉదయమే సంకేతాలు వెలువడ్డాయి. గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ముంబైలోని ప్రఖ్యాత సిద్ధి వినాయక దేవాలయానికి వె ళ్లి పూజాదికాలు నిర్వహించారు. ఉద్ధవ్ థాకరే శివసేన వర్గం ఎంపి సంజయ్ రౌత్ తరఫున కూడా అభినందనలు వెలువడ్డాయి. రాధాకృష్ణన్ తమిళనాడులోని కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి రెండుసార్లు బిజెపి తరఫున ఎంపిగా గెలుపొందడం విశేష పరిణామం. ఆయన గతంలో జారండ్ గవర్నర్‌గా ఉన్నప్పుడు తెలంగాణ గవర్నర్‌గానూ, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. అయితే అతి కొద్ది కాలమే . చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ (సిపి రాధాకృష్ణన్ ) 1957 అక్టోబర్ 20న అప్పటి మద్రాసు స్టేట్ ఇప్పుడు తమిళనాడు రాష్ట్రంలోని తిరుపూర్‌లో జన్మించారు.

# వారంలో అఫిడవిట్ ఇవ్వాలి..

- లేదా క్షమాపణ చెప్పాలి
- ఎన్నికల కమిషన్‌కు ఏ పార్టీ అయినా ఒకటే!
- అధికార పక్షమా, ప్రతిపక్షమా అని చూడదు
- ఎన్నికల్లో కోటి మందికిపైగా సిబ్బంది పాల్గొంటారు
- వారందరి ముందూ ఓట్ల దొంగతనం సాధ్యమా?
- రాహుల్ ఆరోపణలపై సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ధ్వజం
- బిహార్‌లో తొలగించిన 65 లక్షల మంది పేర్లతో
- కూడిన జాబితాను వెబ్‌సైట్లలో పెట్టినట్టు వెల్లడి




న్యూఢిల్లీ: బీజేపీని గెలిపించేందుకు ఎన్నికల కమిషన్ ఓట్ల చోరీకి పాల్పడుతోందంటూ కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్‌గాంధీ సహా విపక్షాలు చేస్తున్న ఆరోపణలపై ఈసీ ఘాటుగా స్పందించింది. ఈ ఆరోపణలను నిరూపించే సాక్ష్యాలతో వారంరోజుల్లోగా ప్రమాణపత్రాన్ని దాఖలు చేయాలని.. లేదా దేశానికి క్షమాపణ చెప్పాలని.. ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ రెండూ తప్ప మూడో ప్రత్యామ్నాయమే లేదని ఆయన స్పష్టం చేశారు. వారంలోగా ప్రమాణపత్రం సమర్పించకుంటే ఓటర్ల జాబితాపై వస్తున్న ఆరోపణలన్నీ ఆధారరహితమైనవిగా పరిగణించాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. అధికార పార్టీకి, ప్రతిపక్షానికి మధ్య ఈసీ ఎలాంటి తేడా చూపదని, తమకు ఏ రాజకీయ పార్టీ అయినా ఒక్కటేనని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం ఢిల్లీలోని నేషనల్ మీడియా సెంటర్‌లో ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధు, వివేక్ జోషితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. బిహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) చేపట్టినఉద్దేశమే.. ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను సవరించడమని, కానీ దీనిపై పలు పార్టీలు తప్పుడు సమాచారాన్ని వ్యాపింపజేస్తూ వాస్తవికతను మరిచిపోతున్నాయని.. తమ ప్రయోజనాల కోసం ఎన్నికల కమిషన్ భుజాలపై తుపాకీ పెట్టి ఓటర్లను లక్ష్యంగా చేసుకుంటున్నాయని ఆయన మండిపడ్డారు. ఓట్ల చోరీ, డబుల్ ఓటింగ్ వంటి ఆరోపణలకు ఎలాంటి ఆధారాలూ లేవని ఆయన కొట్టిపారేశారు. 'ఓట్ల చోరీ' వంటి పదాలు ఉపయోగించడం రాజ్యాంగాన్ని అవమానపరచడమేనని జ్ఞానేశ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిహార్‌లో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని హడావుడిగా జరిపేస్తున్నారన్న వాదన పస లేనిదని.. ప్రతి ఎన్నికకు ముందూ ఓటరు జాబితాను సరిదిద్దడం ఎన్నికల కమిషన్ చట్టబద్ధమైన విధి అని స్పష్టం చేశారు. ఓటర్ల డేటా బేస్‌లో తప్పులు సవరించాలని అన్ని రాజకీయ పార్టీలు డిమాండ్ చేయడం వల్లే ఈ ప్రక్రియ చేపట్టినట్టు వెల్లడించారు. బిహార్‌లో ముసాయిదా ఓటరు జాబితాపై ఏవైనా అభ్యంతరాలుంటే తెలపడానికి, ఫిర్యాదులుంటే చేయడానికి అన్ని రాజకీయ పార్టీలకూ ఇంకా 15 రోజుల గడువు ఉందని గుర్తుచేశారు. "ఈసీ తలుపులు అందరికీ తెరిచేఉంటాయి. బూత్ స్థాయి అధికారులు, ఏజెంట్లు పారదర్శకంగా పనిచేస్తున్నారు" అని ఆయన పేర్కొన్నారు. బిహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీల ఏజెంట్లు, పూర్తి స్థాయిలో పారదర్శకంగా పనిచేస్తున్నారని తెలిపారు.

## రాబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పోలీస్ కేసులు పెట్టడం, జైలుకు పంపడం అనే విధంగా మారిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ పట్టణ ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వార్డు, బూత్ కమిటీ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరై పార్టీ శ్రేణులకు రాబోవు ఎన్నికలపై దిశ నిర్దేశం చేశారు. గత పదేండ్ల కాలంలో సిరిసిల్ల మానేరు మండుటెండల్లో నిండుగ పారేది. కాంగ్రెస్ వచ్చాక ఎడారిలా మార్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో సాయి రెడ్డి అనే వ్యక్తి ఇంటి ముందు గోడ కట్టి అతడు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ ఏ ఒక్క పథకాన్ని ఆపకుండా అమలు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎన్నికల సమయంలో వారు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదు. పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం కేసీఆర్ పాలనలో రెండు లక్షల కోట్లు అప్పు మాత్రమే చేసిందని ప్రకటించింది.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
18-08-2025


## ప్రతిభ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారిని మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా ప్రతిభ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందని, ఆసక్తిగా అభ్యర్థులు ఇంటర్నేషనల్ ప్రతిభ అవార్డులకు దరఖాస్తులు చేసుకోవాలని ఆర్గనైజేషన్ నిర్వాహకులు డాక్టర్ ఎస్ సరోజనమ్మ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషిచేసిన వారికి విశ్వమాత మదర్ థెరిస్సా ఇంటర్నేషనల్ ప్రతిభ పురస్కారం, తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ జాతీయ ప్రతిభ పురస్కారం, స్వాతంత్ర్య సమరయోధురాలు చాకలి ఐలమ్మ ఉత్తమ ప్రతిభ పురస్కారం, స్వాతంత్ర్య సమరయోధుడు కొమురం భీమ్ ఉత్తమ ప్రతిభ పురస్కారం తదితర మహనీయుల పేరిట పురస్కారాలతో సత్కరించి, వారి సేవలను అభినందిస్తూ, వారిని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. సామాజిక సేవ, పర్యావరణ సంరక్షణ, చెట్ల పెంపకం, కాలుష్య నివారణ, ఆధ్యాత్మికం, జానపద, శాస్త్రీయ కళలు, సాహిత్యం, సంగీతం, గానం, నాట్యం, చిత్రకళ, ఫోటోగ్రఫీ, నటన, దర్శకత్వం, విద్య, వైద్యం, క్రీడలు, వృత్తి కళలు, సినిమా రంగం, షార్ట్ ఫిలిమ్స్, యూట్యూబర్లు, గ్రామ సేవా (సర్పంచ్, ఉప సర్పంచ్), నాటక రంగం తదితర రంగాలకు చెందినవారు ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆగస్టు 20, 2025 లోగా తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. ఆగస్టు 28న హైదరాబాదులోని రవీంద్ర భారతి లో నిర్వహించు కార్యక్రమంలో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు మరిన్ని వివరాలకు 6302908528 సెల్ నెంబర్ ను సంప్రదించాలని, షరతులు వర్తిస్తాయని తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని రేణుక ఎల్లమ్మ గుడి ప్రాంగణంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి గౌడ సోదరులు పెద్ద ఎత్తున హాజరై, విజయవంతం చేయాలని జిల్లా గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మడిపల్లి వెంకటేశ్వర గౌడ్ లు ఆదివారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్, సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లాలోని గౌడ కులస్తులు, గౌడ కార్మికులు ప్రతి మండలం, పట్టణంలో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.

## నీట మునిగిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

### బిజెపి నేత వెరబెల్లి రఘునాథ్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని లక్షెట్టిపేట్ మండలం కొమ్ముగూడెం గ్రామంలోని చెరువు గండి పడి దాదాపు 200 ఎకరాల పంట పొలాలు నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం జరిగిందని, ప్రభుత్వ నిర్లక్ష్యంతో వరద వలన నీట మునిగిన పంటలకు ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు వెరబెల్లి రఘునాథ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన కొమ్ముగూడెం గ్రామాన్ని సందర్శించి, నీట మునిగిన పంటలను చెరువును పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్లక్ష్యం వలన చెరువు క్రింద ఉన్న వంతెన నిర్మాణం పూర్తి కాకపోవడంతో ప్రతి ఏడాది రైతులు వరద వలన తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుండా కాలయాపన చేస్తే, ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలో బ్రిడ్జి కోసం శంకుస్థాపన చేసి, వదిలేశారని విమర్శించారు. నీట మునిగిన పంటలకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముత్తె సత్తయ్య, బొప్పు కిషన్, బియ్యాల లచ్చన్న, సతీష్, వెంకటేష్, రవీందర్, శశిధర్, పద్మ లు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ పోస్టులలో సౌకర్యాలు మెరుగుపరచాలి

### సిఐటియు ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఏరియాలోని సెక్యూరిటీ పోస్టులలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సింగరేణి యాజమాన్యం వెంటనే సెక్యూరిటీ పోస్టులలో సౌకర్యాలు మెరుగుపరచాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏరియాలోని కేకే 5 గని, ఏరియా స్టోర్స్ సెక్యూరిటీ పోస్టులను సందర్శించారు. ఈసందర్భంగా అల్లి రాజేందర్ మాట్లాడుతూ, సింగరేణి ఆస్తులు కాపాడటంలో సెక్యూరిటీ సిబ్బంది ముఖ్య పాత్ర పోషిస్తున్నారని గొప్పలు చెప్పడమే సరిపోతుందని కానీ సెక్యూరిటీ పర్మనెంట్, కాంట్రాక్టు సిబ్బంది పని చేసే స్థలాల్లో ఉన్న పోస్టుల్లో కనీస సౌకర్యాలు ఉండడం లేదని ఆరోపించారు. సెక్యూరిటీ పోస్టులలోని కొన్నింటికి కిటికీలు సరిగా ఉండకపోవడం, పోస్టులు పాతవి కావడం వలన చిన్న వర్షానికే ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఎప్పటినుండో మోడ్రన్ ఫ్యాబ్రిక్ చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తామని చెబుతున్న యాజమాన్యం ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవడం సరి కాదన్నారు. ఏరియా స్టోర్స్ లో కొత్త సెక్యూరిటీ పోస్ట్ నిర్మించాలని, సెక్యూరిటీ పోస్టుల్లో కొత్త ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని, ఆయా రూముల గదుల కిటికీలు,డోర్లు సరిచేయాలని కోరారు. త్వరలో ఏరియాలోని అన్ని సెక్యూరిటీ పోస్టులను సందర్శించి, మరిన్ని సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జడల ప్రవీణ్, చైతన్య, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# దుర్భరమైన స్థితిలో సింగరేణి డ్రైనేజీ వ్యవస్థ

### నూతన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలి

### ఎస్సీఈయూ(సిఐటియు)రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజా రెడ్డి

### శ్రీరాంపూర్ ఏరియాలో సిఐటియు ఆధ్వర్యంలో బస్తీ బాట

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణి కార్మిక కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ చాలా దుర్భరమైన స్థితిలో ఉందని, ఎప్పుడో కట్టిన డ్రైనేజీ వ్యవస్థ ఎత్తుగా ఉ ఒడడం కంపెనీ క్వార్టర్లు కిందిగా ఉండడం చేత డ్రైనేజీ నీరు అంత ఇండ్లలోకి వస్తుండటంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి తెలిపారు. యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాలోని సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 6 కాలనీ, నస్పూర్ డిస్పెన్సరి ఏరియాలో బస్తీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక కాలనీలలో పర్యటించి, కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం రాజారెడ్డి మాట్లాడుతూ, ఇటీవల కురిసిన భారీ వర్షానికి సింగరేణి క్వార్టర్ లలో ఉన్నటువంటి కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పురాతన డ్రైనేజీ వ్యవస్థ వలన డ్రైనేజీ నీరు క్వార్టర్ లోకి రావడంతో క్వార్టర్ లో ఉన్న నిత్యావసర సరుకులు, ఇతర సామాగ్రి, బియ్యం తదితర వస్తువులు వర్షానికి తడిసి, కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఆర్థికంగా, మానసికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదే విధంగా ఎలక్ట్రికల్ వస్తువులైన ఫ్రిజ్, టివి తదితర ఎలక్ట్రికల్ వస్తువులు వరద నీరు తాకే ప్రమాదం ఉందని, దీంతో ఎలక్ట్రికల్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు.కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు అన్నింటిని స్థానిక శ్రీరాంపూర్ ఏరియా జిఎం,సివిల్ డివైజిఎం దృష్టికి తీసుకువెళ్లి, సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా చూస్తామని హామీ ఇచ్చారు. కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు సొంతింటి పథకం ఆవశ్యకతను వివరించారు.ఈ కార్యక్రమంలో యూని యన్ బ్రాంచ్ అధ్యక్షుడు గుళ్ల బాలాజీ, బ్రాంచ్ నాయకులు సాయిల్ల శ్రీనివాస్,వెంకట్ రెడ్డి,మేడివెల్లి శ్రీనివాస్,పెరుక సదానందం, శ్రీపతి బానేష్, ప్రతాప్, తోడే సుధాకర్ లు పాల్గొన్నారు.

## మైనింగ్ సర్దార్ ని వేధింపులకు గురి చేయడం సరికాదు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి ఏరియాలోని కేకే 5 గనిలో ఇటీవల జరిగిన ప్రమాదంలో రాసపల్లి శ్రావణ్ కుమార్ అనే కార్మికుడు మృతిచెందగా,ఆ ప్రమాదానికి మైనింగ్ సర్దార్ ను బాధ్యునిగా విచారణ పేరుతో విధుల్లోకి తీసుకోకుండా మానసికంగా వేధింపులకు గురి చేయడం సరైనది కాదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ తెలిపారు.ఆదివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గని ప్రమాదానికి బాధ్యునిగా కేవలం మైనింగ్ సర్దార్ నే దోషిగా చేసి,విచారణ పేరుతో అతన్ని విధుల్లోకి తీసుకోకుండా మానసికంగా బాధపడుతున్నారని ఆరోపించారు.దీంతో కార్మికుడు ఏదైనా అఘాయిత్యానికి పాల్పడితే దీనికి పూర్తి బాధ్యత యాజమాన్యమే వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ప్రమాదానికి సంబంధించి కేవలం మైనింగ్ సర్దార్ ని మాత్రమే కాకుండా పై అధికారుల పై సైతం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, పి బాణయ్య, మైనింగ్ స్టాఫ్ నాయకులు, యూనియన్ నాయకులు గోపతి సత్యనారాయణ,విక్రమ్ సింగ్,కాసం సమ్మయ్య,రామ్ చరణ్, మంద రాజీరు, శివ, శ్రీకాంత్,కొండయ్య, ఓ శ్రీకాంత్,భూక్యా రాజేందర్, భూక్యా తిరుపతి, కే ఓదేలు లు పాల్గొన్నారు.

## నూతన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని కాకతీయ కాలనీ శివాజీ నగర్ లోని డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో కార్మికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కారానికి వెంటనే నూతన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం వారు రామకృష్ణాపూర్ పట్టణంలోని కాకతీయ కాలనీ శివాజీ నగర్ లోని డ్రైనేజీలను యూనియన్ ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రధాన రహదారి అయిన సూపర్ బజార్ నుండి రైల్వే స్టేషన్, శివాజీ నగర్, కాకతీయ కాలనీ వాసులకు రామాలయం వైపు ఉన్న ప్రజలు వెళ్లడానికి వీలు లేకుండా, వర్షం పడినప్పుడల్లా కాలువ డ్రైనేజీ నీరు నదిని తలపించేలా వరద రోడ్డు మీద నుండి వెళ్లడం జరుగుతుందని తెలిపారు. కార్మికుల కాలనీలో సింగరేణి యాజమాన్యం ఎప్పుడూ నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థతో కార్మికులు కుటుంబ సభ్యులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కార్మిక కాలనీలో కొత్తగా డ్రైనేజీ వ్యవస్థను పెద్దగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నాలా పరిస్థితి ఏమాత్రం బాగా లేకపోవడం వలన చెట్లు చెదారం తో డ్రైనేజీ పూర్తిగా నిండిపోవడంతో డ్రైనేజీ నీరు రోడ్డుపై వరదలాగా ప్రవహిస్తుందన్నారు. దీంతో రహదారి వెంబడి ప్రయాణించే ప్రయాణికులు, తవక్కల్ పాఠశాల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా క్యాతనపల్లి మున్సిపాలిటీ అధికారులు, ఏరియా జిఎం స్పందించి, ఈ ప్రాంతాన్ని సందర్శించి, సమిష్టి కృషితో సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు వడ్లకొండ ఐలయ్య,జోరుక వెంకటేష్, లింగాల రమేష్, నాగవెల్లి శ్రీధర్ లు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారాం మహారాజా గార్డెన్లో ఆగస్టు 19 నుండి 22 వరకు నిర్వహించు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లాలోని తాండూరు మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్లో రాష్ట్ర మహాసభ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం బానేష్ మాట్లాడుతూ, ఈ మహాసభకు సుమారు వెయ్యి మంది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. సిపిఐ పార్టీ డిసెంబర్ 26, 1925 కాన్పూర్ లో ఆవిర్భవించిందని, దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం తీర్మానం చేసిన మొదటి రాజకీయ పార్టీగా చరిత్ర సృష్టించి, దేశ స్వాతంత్ర్య సాధనకై త్యాగాలతో కూడిన అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా సిపిఐ నిర్వహిస్తున్న మహోత్తర ఉద్యమాలను గుర్తించిన మేధావులు, అభ్యుదయ భావాలు కలిగిన యువతీ యువకులు సిపిఐ పార్టీ వైపు ఆకర్షితులై, పోరాటాల్లో పాల్గొన్నారని తెలిపారు. అదేవిధంగా సంస్థానాలను దేశంలో విలీనం చేయాలని నిర్వహించిన పోరాటంలో సైతం సీపీఐ ప్రధాన పాత్ర పోషించిందని, దేశంలో అతిపెద్ద సంస్థానమైన నిజాం సంస్థానంలో ప్రజలను విముక్తి చేయడానికి సిపిఐ నిర్వహించిన మహోత్తర వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4500 మంది యువ కమ్యూనిస్టులు తమ ప్రాణాలు అర్పించి తెలంగాణను నిజాం పాలన నుండి విముక్తి చేశామన్నారు. అదేవిధంగా శ్రామికులకు ఎనిమిది గంటల పని దినం కోసం, న్యాయబద్ధమైన వేతనాల కోసం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కోసం సిపిఐ పోరాడుతూ, కార్మిక చట్టాల సాధనకై కార్మిక వర్గం నిర్వహించిన పోరాటంలో వెన్నుదన్నుగా నిలిచి 44 కార్మిక చట్టాల సాధనలో సిపిఐ తనవంతు పాత్ర పోషించిందన్నారు. అదేవిధంగా రైతు సంఘాలతో భూ పోరాటాలు, మహిళా, విద్యార్థి, యువజన, వివిధ సంఘాలను ఏర్పాటు చేసి సిపిఐ పార్టీ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతూనే ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి గోలేటి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భయ్యా మొగిలి, సిపిఐ తాండూర్ మండల సహాయ కార్యదర్శి మలిశెట్టి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి వాసాల నాగరాజు, కోశాధికారి పట్టి శంకర్, ఏఐటియుసి నాయకులు సముద్రాల ఆనంద్, సిపిఐ తంగళ్ళపల్లి గ్రామ శాఖ కార్యదర్శి దాసరి లక్ష్మి, నీలాయపల్లి గ్రామ శాఖ కార్యదర్శి ఎడ్ల గోపాల్, కిష్టంపేట గ్రామ శాఖ కార్యదర్శి కామెరా దుర్గయ్య, చంద్రపల్లి గ్రామ శాఖ కార్యదర్శి కొండు సాయికుమార్, మాదారం 3 ఇంక్లైన్ గ్రామ శాఖ కార్యదర్శి కురిసింగ తిరుపతి, మండల కార్యవర్గ సభ్యులు పుట్ట భీమక్క, నాయకులు మీసాల సన్యాసి, ముత్తే శంకర్, కోయ సురేష్ లు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ వీరభద్రరావుకు ఘన నివాళులు





టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి కాంట్రాక్టర్ దివంగత కోనేరు వీరభద్ర రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, సన్నిహితులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. వీరభద్ర రావు(కోనేరు) ట్రాన్స్ పోర్ట్ పేరుతో సుపరిచితుడైన కాంట్రాక్టర్ కోనేరు వీరభద్రరావు గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందగా, ఆదివారం విజయవాడలో ఆయన కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ప్రథమ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి ప్రాంతానికి చెందిన పలువురు హాజరై, వీరభద్రరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తూ, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, వీరభద్రరావుతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వీరభద్ర రావుకు సింగరేణి తో విడదీయరాని బంధం కలదని తెలుపుతూ భావోద్వేగానికి లోనయ్యారు. వీరభద్ర రావు సింగరేణి కోల్ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ గా పట్టణం తోపాటు సింగరేణి వ్యాప్తంగా మంచి పేరు గడించారని తెలిపారు. అప్పట్లో కోల్ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ అంటే సింగరేణి వ్యాప్తంగా వీరభద్ర రావు ట్రాన్స్ పోర్ట్ కు మంచి పేరు కలదన్నారు. పట్టణంలోని ఎంతో మందికి తన ట్రాన్స్ పోర్ట్ లో ఉద్యోగాలు కల్పించడంతో పాటు తన లాగే కోల్ ట్రాన్స్ పోర్ట్ లో రాణించాలనే అనుకునే ఔత్సాహికులకు అవకాశాలు కల్పించడం తోపాటు, వారికి వెన్నుదన్నుగా నిలిచి, సహాయ సహకారాలు అందించారని, అదేవిధంగా ఎంతో మంది నిరుపేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరభద్రరావు కుటుంబ సభ్యులు ఆయన సతీమణి వెంకటరమణమ్మ, కుమారుడు కోనేరు ప్రసాద్ బాబు, మనవళ్లు డాక్టర్ ఫణికుమార్, కృష్ణకాంత్, వికాస్, కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
18-08-2025


# ఇచ్చిన హామీలను నెరవేర్చని పక్షంలో పోరాటాలు చేస్తాం

## రాష్ట్ర కమిటీ సభ్యుడు, జిల్లా బాధ్యుడు బుర్రి ప్రసాద్

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చని పక్షంలో పోరాటాలు చేస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు, జిల్లా బాధ్యుడు బుర్రి ప్రసాద్ హెచ్చరించారు. సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కమిటీ సభ్యుడు, జిల్లా బాధ్యుడు బుర్రి ప్రసాద్ ఆజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి చేయాలని, ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కట్టేస్తానని హామీ ఇచ్చారని, అందుకు గుడిసెలు వేసుకొని ఉన్నవారికి పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అలాగే గృహ లక్ష్మి పథకం ప్రతి మహిళకు ఇస్తానని ఇచ్చిన హామీ కూడా అమలు చేయాలని, గృహ జ్యోతి సైతం అందరికీ అమల్లోకి రాలేదని, అందరికీ



వచ్చేటట్టు చూడాలని, రూ.500లకే సిలిండర్ కూడా అమలు జరిగే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున దేశంలో, రాష్ట్రంలో పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశనికి జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు, నగర కార్యదర్శి సుజాత, నగర కార్యవర్గ సభ్యులు రాములు, నరసయ్య, నగర కమిటీ సభ్యులు అనసూయ, నరేష్, దీపిక, అనిత, శాఖగర్ కార్యదర్శులు, సభ్యులు తదితరులు హాజరయ్యారు.

# అందుగులపేట పెద్దవాగుపై రాకపోకలు నిలిపివేయాలి

## పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-



మండలంలోని అందుగులపేట గ్రామ ప్రజలు, రైతులు, మూగజీవాలు కలవారు పెద్ద వాగుపై తాత్కాలికంగా రాకపోకలు నిలిపివేయాలని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ సూచించారు. ఆదివారం ఆయన పెద్దవాగు వరద ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారీగా కురిసిన వర్షాలకు పెద్ద వాగు కూలిన వంతెన పై నుండి వాగు పొంగి ప్రవహిస్తున్నందున గ్రామ రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలతో వరద ఉధృతి అధికంగా ఉన్నందని, ఈ నేపథ్యంలో వాగును దాటడం ప్రమాదకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కడారి జీవన్ కుమార్, గ్రామ రైతులు, ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సోమవారం జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం ఆయన భూపాలపల్లి సిద్దిపేట నుంచి బయలుదేరి జిల్లాలోని బెల్లంపల్లి పట్టణం చేరుకొని, పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల, బాలుర పాఠశాలలను సందర్శిస్తారు. మధ్యాహ్నం భోజనం బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెంబర్ 21 బూడిదగడ్డ బస్తీ వద్ద వినాయక విగ్రహం తొలగింపునకు సంబంధించిన విషయాన్ని పరిశీలిస్తారు. అనంతరం బెల్లంపల్లి నుంచి బయలుదేరి జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని సాయికుంట గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శిస్తారు. పర్యటన ముగించుకొని సాయంత్రం ఆయన మంచిర్యాల నుండి భూపాలపల్లి సిద్దిపేటకు తిరిగి వెళ్లడం జరుగుతుందని తెలిపారు.

# నిజం సాగర్ ప్రాజెక్టు ఎక్కువ పరివాహక ప్రాంతం ప్రజలు జాగ్రత్తగా ఉండాలి: సబ్ కలెక్టర్ కిరణ్మయి..

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడడివిజన్పరిధిలోని .నిజాంసాగర్ప్రాజెక్ట్ఎగువపరివాహక ప్రాంతం నుండి భారీ వరద నీరు వస్తున్న కారణంగా నేడు 18.08.2025 తారికున ఏ సమయంలోనైనా ప్రాజెక్ట్ వరద గేట్లు ఎత్తి ,మంజీర నది లోకి వదిలే అవకాశం ఉన్నది . అందుకని రెవిన్యూ , పోలీస్ శాఖ అధికారులు తగు ముందు జాగ్రత్త చర్యలుతీసొకొవలసిందిగాగ్రామాలలో దండోరా వేయించాల్సిందిగా బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆదివారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు .నదీ పరివాహక ప్రాంతం లోకి పశువులు గాని ,గొర్రెలు మొదలగునవి వెళ్లకుండా అలాగే చేపలు పట్టేవారు, గొర్రె కాపరులు , రైతులు వెళ్లకుండా అప్రమత్తం గా ఉండవలెనని ఆమె సూచించారు. ప్రాజెక్ట్ దిగువ పరివాహక ప్రాంతాల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయవలసిందిగా పోలీస్, రెవెన్యూ అధికారులకు ప్రజప్రతినిధులకు ఆమె కోరారు.

# ఉట్టి కొట్టిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:



శ్రీకృష్ణ జన్మదినం సందర్భంగా జూబ్లీ హిల్స్ ఇన్చార్జి మినిస్టర్లల్లు పొన్నం ప్రభాకర్ , వివేక్ వెంకట స్వామి లతో కలిసి జూబ్లీహిల్స్ లో శ్రీకృష్ణ జన్మదిన వేడుకల్లో పాల్గొని ఉట్టి కొట్టిన మాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# బాన్సువాడ అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు...



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో శనివారం రాత్రి శ్రీకృష్ణాష్టమి వేడుకలను బాన్సువాడ ఇస్కాన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారులతో శ్రీకృష్ణుని వేషాధారణ, భక్తి గీతాలతో ఆటపాటలు, శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉట్టి కొట్టేమహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి ప్రతినిధులు ,బాన్సువాడ ఇస్కాన్ బృందం ప్రతినిధులు, అమ్మ స్వాములు, అయ్యస్వాములు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

# నేడే నిజం సాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత...

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని నిజాంసాగర్ ప్రాజెక్టుకు భారీ వరద నీరు వచ్చి చేరడంతో సోమవారం గేట్లు ఎత్తే అవకాశం ఉందని ప్రాజెక్టు ఈ ఈ సులేమాన్ తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 50, 500 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతున్నట్లు చెప్పారు. ఇంతే కొనసాగితే రేపు గేట్లు ఎత్తి మంజీరా లోకి నీరు విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం 12.353 పిఎంసిల నీటి నిల్వ ఉన్నట్టు వివరించారు .నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక ప్రక్రియ పూర్తి



## సన్నద్ధ శిబిరం అనంతరం తుది జట్టు ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా మహిళా, పురుషుల జిల్లా జట్ల ఎంపికల ప్రక్రియ పూర్తయింది. ఈ ఎంపికలను జిల్లా క్రీడా మైదానంలో నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల లోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు ఈ ఎంపికల్లో పాల్గొన్నారు. ఎంపికల ముగింపు కార్యక్రమానికి జిల్లా యువజన క్రీడల ఇంచార్జ్ అధికారి బీ. పవన్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను సైతం మొదట బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారున్నని, బాల్ బ్యాట్మెంటన్ క్రీడలో ఎన్నో మెడల్స్ సాధించానని గుర్తుకు చేసుకున్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి క్రీడల్లోనూ మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి బీ. శ్యామ్ మాట్లాడుతూ బాల్ బ్యాడ్మింటన్ క్రీడకు పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా జిల్లా సంఘం కృషి చేస్తుందని, రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో మెడల్స్ సాధిస్తుందని, జిల్లా క్రీడా మైదానంలో బాల్ బ్యాడ్మింటన్ కోర్టుకు స్థలాన్ని కేటాయించాలని జిల్లా అధికారిని కోరారు. ఎంపికైన క్రీడాకారులకు శిక్షణ శిబిరాన్ని నిర్వహించి తుది జట్టును ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 22 నుంచి 24వ వరకు కొమరం భీమా ఆసిఫాబాద్ జిల్లాలోని గోలేటిలో జరిగే 71వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళ, పురుషుల బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలకు జిల్లా జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్, కామారెడ్డి జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాధికారి రాజేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేష్, కార్యవర్గ సభ్యులు భాగ్యశ్రీ, గీత, సింధుజ, సీనియర్ క్రీడాకారులు ఆనంద్, కార్తిక్, సాయికుమార్, పూజ పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ జిల్లాలోని వర్ని మండలం పరిధిలో ఉన్న జలాల్పూర్ సమీపంలోని సైదుపూర్ రిజర్వాయర్, బొప్పాపూర్ లోని గుండ్ల వాగులు పొంగిపొర్లుతున్న సందర్భంగా లోతట్టు ప్రాంతాలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పర్యవేక్షించారు. నిజామాబాదు పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బోధన్ డివిజన్ పరిధిలో గల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల ఏకధాటిగా కురుస్తున్న భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య వర్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని జలల్పూర్ లో గల సైద్ పూర్ రిజర్వాయర్, రుద్రూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొప్పాపూర్ లో గుండ్ల వాగును పొంగి పొర్లుతున్న సందర్భంగా లో లెవెల్ వంతెన పైనుంచి పొంగిపొర్లుతున్న వరద జలాలను




పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ లో లెవెల్ వంతెన పైనుంచి పొంగిపొర్లుతున్న వరదజాలాలు ప్రవహించేటప్పుడు ప్రజలు ఎవరూ రోడ్డు దాటడానికి ప్రయత్నించవద్దని సూచించారు. సమీపంలో లోతట్టు ప్రాంతంలో గల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మండల అధికారులను, గ్రామ అధికారులను అప్రమత్తం చేశారు. గ్రామాల్లోని వర్షాల వల్ల కలిగే నష్టాలను ఎప్పటికప్పుడు సమాచారం అందించాల్సిందిగా గ్రామ స్థాయి అధికారులను ఆదేశించారు. మండల ప్రజలు ఎవరు కూడా వాగులు, కాలువలు, చెరువుల్లోకి చేపలు పట్టేందుకు వెళ్లనీయవద్దన్నారు. ఎవరివైనా పాత ఇల్లు కూలిపోయే దశలో ఉంటే అప్రమత్తంగా ఉండి మండల అధికారులకు సమాచారం ఇవ్వవాలని కోరారు. రానున్న రెండు రోజులు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సమాచారం మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. అత్యవసర సమయంలో సంబంధిత పోలీస్ స్టేషన్ వారిని లేదా డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712659700 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్, రుద్రూర్ సీఐ ఆర్. కృష్ణ, వర్ని ఎస్ఐ యు. మహేష్, రుద్రూర్ ఎస్సై సాయన్న, వర్ని ఎంపీడీవో జి. వెంకటేష్ ఉన్నారు.

# “శాతవాహన సైనికాస్ జట్టుకు చీఫ్ కోచ్ గా ప్రశాంత్”

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న “యువ ప్రో కబడ్డీ లీగ్” ఛాంపియన్షిప్ కు నిజామాబాద్ జిల్లా డివైఎస్ఓ కబడ్డీ కోచ్ మీసాల ప్రశాంత్ శాతవాహన సైనికాస్ జట్టుకు చీఫ్ కోచ్ గా నియమితులయ్యారు. తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ సహకారంతో యువ ప్రో కబడ్డీ లీగ్ ఛాంపియన్షిప్ ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 5 వరకు హైదరాబాద్ లో నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి 8 జట్లుగా విభజించారు. జిల్లాకు చెందిన కబడ్డీ కోచ్ ప్రశాంత్ యువ తెలంగాణ ప్రో కబడ్డీలో శాతవాహన సైనికుల జట్టుకు చీఫ్ కోచ్ గా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కబడ్డి సంఘం అధ్యక్షుడు అంద్యాల లింగయ్య, కార్యదర్శి గంగాధర్ రెడ్డి, కోశాధికారి సురేందర్, ఉపాధ్యక్షుడు శ్రవణ్ రెడ్డి, బి. నరసయ్య, రాజ్ కుమార్, గంగారెడ్డి, రాజేందర్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, హైదర్ అలీ, హరి చరణ్, అనురాధ, జ్యోతి, సీనియర్ క్రీడాకారులు, పలువురు అభినందించినారు

# అగ్రసేన్ బ్యాంకు కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణా రావు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్లోని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అగ్రసేన్ బ్యాంకు కార్యాలయాన్ని ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ సతీష్ అరోరా మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు.. బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు...

# సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై. ఓమయ్య



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఈ నెల 19 నుంచి 22 వరకు నిర్వహించే సిపిఐ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై. ఓమయ్య పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యాలయంలో 4వ రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. ఓమయ్య మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో సిపిఐ పార్టీ రాష్ట్ర నాలుగవ మహాసభలు ఈనెల 19 నుంచి 22 వరకు నిర్వహించటం జరుగుతుందని, ఈ మహాసభలకు సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభల్లో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆర్ గ్యారంటీలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు భవిష్యత్తులో పార్టీ బలోపేతం కోసం నిర్వహించే పోరాట కార్యక్రమాల రూపకల్పన చేసుకోవడం జరుగుతుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ నిర్వహించబోయే పాత్ర చర్చించుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం బీసీల అభ్యున్నతికై చేసిన 42 శాతం రిజర్వేషన్ పై చర్చించడంతోపాటు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం కోసం కార్యక్రమం రూపకల్పన చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, జాతీయ కార్యదర్శి నారాయణ, నాయకులు అజీజ్ భాషా, చాడా వెంకటరెడ్డి హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంబాద్ నగర నాయకులు రఘురాం నాయక్, హనుమాన్లు, సురేష్, ఫిరోస్ అలి, అనిల్, గంగాధర్, భానుచందర్, మహిపాల్, కుశాల్ తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
18-08-2025
4

## నిబద్ధతకు నిలువుటద్దం

# జిల్లా ఉత్తమ అధికారిగా సర్దార్ సింగ్..

- నిస్వార్థపరుడు, నిరాడంబరుడు
- రూ.6 కోట్లతో సహకార సంఘాలలో అభివృద్ధి పనులు
- జిల్లా రైతుల సంక్షేమమే ఆయన ధ్యేయం
- మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త, ములుగు జిల్లా ప్రతినిధి :






ములుగు
డిసిఓ సర్దార్ సింగ్

ములుగు జిల్లా డి సి ఓ సర్దార్ సింగ్ కు 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఉత్తమ అధికారి అవార్డు వరించింది. ఈ అవార్డును పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా అందుకున్నారు. జిల్లా రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సర్దార్ సింగ్ నిస్వార్థపరుడు నిరాడంబరుడు. వృత్తినే దైవంగా భావించే ఆ అధికారికి అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా సహకార అధికారిగా విధుల్లో చేరినప్పటి నుండి ములుగు జిల్లాలో ఉన్న పిఎసిఎస్ ల పనితీరు మెరుగుపడింది. డి సి ఓ గా సర్దార్ సింగ్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 12 సహకార సంఘాలలో సుమారు 6 కోట్లతో పక్కా కార్యాలయ భవనాలు, గోదాములు నిర్మించారు. మల్లంపల్లి కొత్త మండల కేంద్రంలో పిఎసిఎస్ కార్యాలయ భవనము, 500 మెట్రిక్ టన్నుల గోదాము, వెంకటాపూర్ మండల కేంద్రంలో మూడంతస్తుల కార్యాలయ భవనము, నల్లగుంటలో 500 మెట్రిక్ టన్నుల గోదాము, ఇంచెర్లల్ కార్యాలయ భవనము, గోవిందరావుపేట మండలంలోని చల్వాయిలో 500 మెట్రిక్ టన్ల గోదాము, వస్త్రాలు 1000 మెట్రిక్ టన్నుల గోదాము, ములుగు జిల్లా కేంద్రంలో 1000 మెట్రిక్ టన్ల గోదాము, తాడ్వాయి మండలం కాటాపూర్ లో కార్యాలయ భవనము, 300 మెట్రిక్ టన్నుల గోదాము, ఎటురు నాగారము లో ఆఫీసు నిర్మాణానికి ఐదు గుంటల స్థలం కేటాయింపు, మంగపేట మండలంలో మూడంతస్తుల బిల్డింగు, ఆఫీస్ కాంప్లెక్స్ 1000 మెట్రిక్ టన్నుల గోదాము, రాజుపేటలో ఆఫీస్ బిల్డింగు, వాజేడు లో 8 ఎకరాల ల్యాండ్ కేటాయింపు, నర్సాపూర్లో ఆఫీసు కార్యాలయం భవనం పై అంతస్తు నిర్మాణం, అలాగే ములుగు సొసైటీలో గోల్డ్ లోను, మంగపేట సొసైటీలో గోల్డ్ లోను ఇచ్చేలా చర్యలు తీసుకున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక పర్సంటేజీ 12 సంఘాలకు అని 8 సంఘాలను ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ గా ఏర్పాటు చేయడం జరిగింది ఒక్కొక్క సొసైటీకి ఇప్పటికే రూ. 3 లక్షలు వారి అకౌంట్లో జమ కావడం జరిగింది. అలాగే మొత్తము కేంద్ర ప్రభుత్వం నుండి మరో 30 లక్షల వరకు సొసైటీలకు లబ్ధి చేకూరనుంది. ములుగు డిసిఓ సర్దార్ సింగ్ నిత్యం విధినిర్వహణలో ఉంటూ రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చినా ముందుండి వారి సమస్యలు పరిష్కరించేందుకు ఎంతో నిబద్ధతతో వ్యవహరిస్తున్నారు. ప్రతి ఏటా ఖరీఫ్, రబి సీజన్లలో సీఎంఆర్ ధాన్యం విక్రయించడంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నాడు. రైతులు ప్రతి ఒక్కరు మెంబర్షిప్ కలిగి ఉండాలి ములుగులిడిసిఓ లిసర్దార్ సింగ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఉన్న రైతులు ప్రతి ఒక్కరు మెంబర్షిప్ పొంది ఉండాలని ములుగు డిసిఓ సర్దార్ సింగ్ సూచించారు. రైతులు భూసారాన్ని కాపాడేందుకుగాను రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి...



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ మండలం పోచారం వాస్తవ్యులు తన బావ మరిది పోచారం గ్రామ మాజీ సర్పంచ్ పరిగే సాయిరెడ్డి- రాధ ల కుమారుడు సంతోష్ రెడ్డి వివాహ వేడుకకు కుటుంబ సమేతంగా హాజరై సంతోష్ రెడ్డి - సౌగంధిక లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్రప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి - పుష్ప దంపతులు, పోచారం శంభు రెడ్డి - ప్రేమల దంపతులు, రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు , మాజీ నిజామాబాద్ డీసీసీబీ ఛైర్మన్ పోచారం భాస్కరెడ్డి దంపతులు, డాక్టర్. పోచారం రవీందర్ రెడ్డి దంపతులు, పోచారం సురేందర్ రెడ్డి దంపతులు, పోచారం వెంకట్రాంరెడ్డి దంపతులు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజక వర్గ పరిధిలోనీ నాయకులు పోచారం అభిమానులు ఈ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రెస్ క్లబ్ భవనాన్నిప్రారంభించిన మాజీ డిసిసిబి ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి,పోతంగల్ ఉమ్మడి మండలాల ప్రెస్ సోదరుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై ఆదివారం నాడు కోటగిరి బస్టాండ్ వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసిప్రెస్క్లబ్సోదరులు,ప్రజాప్రతినిధులు,నాయకులతో కలిసి ర్యాలీగావెళ్లిప్రెస్క్లబ్కార్యాలయం ప్రారంభించిన మాజీనిజామాబాద్ డీసీసీబీ ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఈప్రారంభోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, పాత్రికేయ సోదరులు పాల్గొన్నారు.

## జగదిరిగుట్ట, హనుమాన్ నగర్‌లో ఎర్ర జెండా ఎగిరింది..

### ఎర్ర జెండా పుట్టిందే దోపిడీ దారుల అంతు తేల్చడం కోసం..

### జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి మండలం, జగదిరిగుట్ట లోని హనుమాన్ నగర్ లో బస్తీ లో కూకట్ పల్లి శాఖ ఆధ్వర్యంలో సీపీఎం పార్టీ జెండా ఎగరావేశారు. ఈ జెండా ను కూకట్ పల్లి శాఖ కార్యదర్శి ఈ ధర్మారావు జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమం లో సీపీఎం మేడ్చల్ జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం. శంకర్ లు పాల్గొని , వారు మాట్లాడుతు ఎర్ర జెండా పుట్టిందే దోపిడీ దారుల అంతు తేల్చుడం కోసమే అని ప్రజలు, కార్మికులు ఎర్ర జెండా కు మద్దతుగా ప్రజా పోరాటాలలో పాల్గొని మన హక్కులను మనం కాపాడుకుందాం అని అన్నారు. ప్రజల వద్దకే సిపిఎం వస్తుందని అన్నారు మీ సమస్యలను పోరాటాలు చేసి పరిష్కారం అయ్యేవరకు ఎర్రజెండా అండగా ఉంటుందని ఇలాంటి సమస్యలు ఉన్న ఎర్రజెండా నాయకత్వానికి చెప్పాలని వాటి పరిష్కారం కోసం పరిష్కార మార్గాలను పోరాటాల రూపంలో పరిష్కారం చేసుకుందామని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పింఛన్లు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అదేవిధంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లిలేని వాళ్లకు ఇవ్వాలని లేని పక్షంలో ప్రజల్ని ఐక్యం చేసి కలెక్టర్ ఆఫీస్ నందు ధర్నా చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాట్లాడారు. తదనంతరం ట్రాన్స్ఫారం పక్కన ఉన్నటువంటి చెత్త తో కూడిన మట్టి కుప్పలను శ్రమ ధానం ద్వారా తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సిపిఎం పార్టీ కూకట్ పల్లి శాఖ కార్యదర్శి పి ధర్మారావు, మండల కమిటీ సభ్యులు ఎస్ రెడ్డి రంగారెడ్డి, కృష్ణారావు, రాము, జోగారావు బస్తి ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## జర్నలిస్ట్ కాలనీ చిన్నారుల స్ఫూర్తిదాయక కృషి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీలోని చిన్నారులు తమ పార్క్‌ను తీర్చిదిద్దుకోవడంలో చూపిన చొరవ, పెద్దలకు కూడా ఆదర్శంగా నిలుస్తోంది.వయసు చిన్నది - ఆలోచన పెద్దది....రఘువీన్ రెడ్డి, సన్వీస్ గౌడ్, రుత్విక్ గౌడ్, సుల్తాన్, మోనిష్ రాయ్, మంలీప్ వంటి చిన్నారులు తమ వయస్సు చిన్నదే అయినా, సమాజం కోసం ఏదో చేయాలనే పెద్ద ఆలోచనను తమ పనితీరుతోచాటుతున్నారు. ఎవరో చేస్తారు" అనకుండా- తామే ముందడుగు... ఎవరైనా వచ్చి శుభ్రం చేస్తారని, అందంగా చేస్తారని ఎదురు చూడకుండా తమ పార్క్‌ను తామే శుభ్రం చేసుకోవడం, చెట్లు నాటడం, ఆటల కోసం సర్దుబాటు చేయడం వంటి పనులను వారు ముందుండి చేస్తున్నారు.

### చిన్నారుల కృషి పెద్దలకు స్ఫూర్తి....

ఇవాళ ఒక పార్క్‌ను అందంగా మార్చడానికి చేసిన వారి కృషి, రేపు సమాజాన్ని మార్చే శక్తిగా మారుతుందనే నమ్మకాన్ని కలిగిస్తోంది."సేవ చేయడానికి వయసు అడ్డంకి కాదు" అనే సందేశాన్ని ఈ చిన్నారులు మనందరికీ గుర్తు చేస్తున్నారు.

### సమాజానికి ఒక పాఠం...

జర్నలిస్ట్ కాలనీ చిన్నారుల పనితీరు, పిల్లలలో ఉన్న బాధ్యతను, సమాజం కోసం చేయగలిగే సత్తాను,బృంద కృషి శక్తినిప్రతిబింబిస్తోంది.ఈచిన్నారుల చొరవబాన్సువాడలోని ప్రతి కాలనీ, ప్రతి వాడలోనూ ఇలాంటి మంచి మార్పుకు నాంది కావాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



## అక్రమంగా ఇసుక తరలింపు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ నుండి కోటగిరి, రాంపూర్, వర్ని మీదుగా నిజామాబాద్ కి అక్రమంగా తరాలుతున్న ఇసుక మిడ్ నైట్ ఇసుక స్మగ్లర్లు రుద్రూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వ్యక్తి ఏనుగు రవీందర్ రెడ్డి అనుచరుడు ఒక మహీంద్ర జైలో ఏపీ28 సిజి 3388 బొలెరో వాహనం అక్రమంగా తరులుతున్న టిప్పర్లకు ముందు నుంచి ఒక వాహనం, పెట్రోలింగ్ చేస్తున్న అధికారులకు ముందే సమాచారం ఇచ్చి, వారు రూట్ చేంజ్ చేసుకుని వెళ్లిపోగానే దర్జాగా నిజామాబాద్ వైపు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షునిగా కొండగడుపుల ప్రశాంత్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)




తుంగతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక, ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఇరవై ఒక్క ఓట్ల మెజార్టీతో కొండగడుపుల ప్రశాంత్ మూడవ సారి భారీ మెజార్టీతో విజయం సాధించారు. మొత్తం సంఘంలో నలభై తొమ్మిది ఓట్లు ఉండగా అధ్యక్ష పదవికి కొండగడుపుల ప్రశాంత్, కొండగడుపుల నవీన్ లు పోటీపడ్డారు. చివరికి ప్రశాంత్ ఇరవై ఒక్క ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఉపాధ్యక్షునిగా తడకమల్ల మహేష్,మల్లెపాక సైదులు, ప్రధాన కార్యదర్శిగా బంగారి మనోజ్,కోశాధికారిగా మల్లెపాక అజిత్,సహాయ కార్యదర్శిగా మరికంటి హరేంద్ర, గేమ్స్ సెక్రటరీగా బొంకురి సాయి తేజ,సాంస్కృతిక కార్యదర్శిగా కత్తుల నరేందర్,పాల్వాయి సందీప్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు. గత కొన్ని ఏళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలతో ముందడుగులో అంబేద్కర్ యువజన సంఘం కొనసాగుతుంది.

## వివాహ వేడుకలకు హాజరైన టిఆర్ఎస్ నాయకులు

### నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రదీప్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త, ములుగు జిల్లా ప్రతినిధి :



గోవిందరావుపేట మండలం బాలాజీ నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి పోరిక స్వామి వసంతల కుమార్తె సమీరా వివాహము కిరణ్ కుమార్ తో జరిగింది. ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశానుసారం వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాకుల మర్రి ప్రదీప్ రావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, మాజీ ఎంపీటీసీ ఆలూరి శ్రీను, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు లాకావత్ నరసింహ నాయక్, మరియు బిఆర్ఎస్ కార్యకర్తలు తేజావత్ హరి సింగ్ నాయక్ , జరుపల దశరథ్ నాయక్, అజ్మీర బిక్కు నాయక్, అజ్మీర నరసింహ నాయక్, వాంకుడోత్ రాజు నాయక్, మాలోత్ రవికుమార్, దేవరకొండ కొండలు తదితరులు పాల్గొన్నారు.

# పౌరుడి ప్రవర్తన మనిషి తత్వాన్ని మెరుగుపరచాలి

### - పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



దేశంలో పౌరుల ప్రవర్తన మనిషి తత్వాన్ని మెరుగుపరచాలని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో రాజ్యాంగ అధ్యయనం పై స్టడీ సర్కిల్ నిర్వహించారు. కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ప్రతి మనిషి తన భావాలకు అతీతంగా రాజ్యాంగ సూత్రాలను అనుసరించి మెలిగే సందర్భంగా పౌరులుగా మెలగాల్సి ఉంటుందన్నారు. ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద విలువలని కాపాడుకుంటూ ఇంతకంటే మెరుగైన అంశాలను చేర్చాల్సి వస్తే నిబంధనలమేరకు చట్టాల సవరణ చేసుకోవచ్చన్నారు. మతరాజ్యం స్థాపించడం అంటే మనిషిని మౌఢ్యం వైపు నడిపించడమేనన్నారు. ప్రకృతిని ప్రజలను కాపాడేందుకు భారత రాజ్యాంగంలోని బాధ్యతలను పౌరులు పాటించాలన్నారు. మనిషి జీవితం ప్రకృతి కానుక అయితే దానిని కాపాడే బాధ్యత కలిగిన పౌరులుగా ఉండడం రాజ్యాంగం బోధిస్తుందన్నారు. రాజ్యాంగం, మనిషి, పౌరుడు అనే మూడు అంశాల మధ్య బంధం సమాజంలో మనుషులందరి ప్రవర్తన చైతన్యం పెంచేలా ఉండాలన్నారు. ప్రజలకు రాజ్యాంగంపై అవగాహన కల్పించేందుకు ప్రయత్నాలు పెరగకపోతే రాజ్యాంగ విలువలు ప్రమాదంలో పడతాయన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, బూర్గుల అప్పాచారి, పి.వి.అప్పారావు, బత్తినేని రాంబాబు, చలమల హరికిషన్ రావు, బొప్పాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# "బీసీలు ఒక్కటిగా పోరాడి 2028లో రాజ్యాధికారం అందుకుంటాం"

- రేవంత్ రెడ్డి బిసి రిజర్వేషన్లు సాధిస్తే పదవికి రాజీనామా చేస్తా
- బీసీలను మోసం చేయడంలో బిజెపి, టిఆర్ఎస్ లు సైతం అదే తంతు
- కామారెడ్డి గంప గోవర్ధన్ సీటు కేసీఆర్ లాగేసుకున్నాడు
- కవిత, కేసీఆర్ బీసీ వ్యతిరేకులు కావడంతోనే ప్రజలు ఓడగొట్టారు
- 2028లో మా ఓట్లు.. మా సీట్లు నినాదతో బీసీలదే అధికారం
- కవితతో తనకు విభేదాలు ఏమీ లేవు, ఆమె బిసి కానేకాదని, బీసీ నినాదంతో ఆమెకేం సంబంధం ఉంది..?
- నిజామాబాద్ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

బీసీలు ఒక్కటిగా పోరాటం చేస్తూ 2028లో రాజ్యాధికారం అందుకుంటామని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఆయన నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లు అనేది కాంగ్రెస్ చేస్తున్న నాటకం అన్నారు. బీసీల రిజర్వేషన్ల పేరిట రేవంత్ రెడ్డి డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లు సాధిస్తే తాను రాజీనామా చేస్తానని వెల్లడించారు. రాజకీయ పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. నిజామాబాద్ లోని తొమ్మిది అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ ఒక ఎస్సీ రిజర్వేషన్ స్థానంలో 8 స్థానాలు ఓసీలకు ఇచ్చిందన్నారు. ఇక బిజెపి, టిఆర్ఎస్ లు సైతం అదే తంతు అవలంబిస్తున్నాయన్నారు. నిజామాబాద్ జిల్లాలోని 25 లక్షల మందిలో 14 లక్షల మంది బీసీలు ఉన్నా రాజకీయ ప్రాతినిధ్యం ఏమాత్రం లేదన్నారు. ఒకే ఒక్క పెరిక కులస్తుడైన కామారెడ్డి గంప గోవర్ధన్ సీటు కేసీఆర్ లాగేసుకున్నాడని ఇద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్ ఇస్తాం అంటుంది కానీ జనాభా దామాషా ప్రకారం మరో 15 కూడా కావాలన్నారు. బిజెపి బీసీ రిజర్వేషన్ విషయంలో తప్పించుకుంటుందన్నారు. బిజెపి, టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో నాయకత్వం అంతా అగ్రవర్ణాలే అని తేల్చి చెప్పారు. బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పోచారం పార్టీలు మారినా అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తి అని ఆయన స్పష్టం చేశారు. అగ్రవర్ణ పార్టీలకు మనకు విడాకులు కాబోతున్నాయి అన్నారు. ఇకపై రెడ్డిల ఓట్లు మాకొద్దు.. బీసీల ఓట్లు మాత్రమే కావాలి... అని, మీ దారిలో మీరు ఉండండి... మా దారిలో మేము ఉంటామని తేల్చి చెప్పారు. త్వరలో ఉమ్మడి జిల్లాలో బీసీ జేఏసీ రంగంలోకి దిగబోతుందని, బీసీ నుంచి రాజకీయ పార్టీ వస్తుందని మల్లన్న జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తనను సస్పెండ్ చేసిందని, బీసీల వ్యతిరేకులు కాబట్టే కవిత, కేసీఆర్లను ఓడకొట్టారన్నారు. మా వెనుకాల ఉన్నది బీసీ ప్రజలు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. నామినేషన్ వేయడానికి సైతం అగ్రవర్ణాలు భయపడాలన్నారు. అగ్రవర్ణాలను రాజకీయ సమాధి చేయడమే లక్ష్యం అని, బిసి వర్గమంతా ఏకతాటికి వచ్చామని, ఇదే ఐక్యతతో పోరాటం చేస్తామన్నారు. ఇదే పోరాటంతో 2028 లో మా ఓట్లు మా సీట్లు నినాదం బీసీలదే అధికారం అన్నారు బీసీలకు మించిన రాజకీయ శక్తి లేదని, నా వెనుకుంది బీసీ ప్రజలే... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఐక్యత లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన అన్నారు. అదేవిధంగా కవితతో తనకు విభేదాలు ఏమీ లేవని, ఆమె బిసి కానేకాదని బీసీ నినాదంతో ఆమెకేం సంబంధం ఉందని ప్రశ్నించారు.

## బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ డివైఎస్ఓకు సన్మానం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల డివైఎస్ఓ ఎఫ్ఏసిగా నియమితులైన సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ బి. పవన్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ గ్రౌండ్ లో నిర్వహించిన జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఎంపికలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా క్రీడా మైదానంలో బాల్ బ్యాడ్మింటన్ కోసం స్థలం కేటాయించాలని అసోసియేషన్ తరపున ప్రతిపాదించారు. ఇదిలా ఉండగా తమతోపాటు ఫిజికల్ డైరెక్టర్ గా విధుల నిర్వర్తిస్తూ సీనియార్టీ ఆధారంగా అధికారిగా అదనపు బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాధికారి రాజేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేష్, కార్యవర్గ సభ్యులు భాగ్యశ్రీ, గీత, సింధుజ, సీనియర్ క్రీడాకారులు ఆనంద్, కార్తిక్, సాయికుమార్, పూజ పాల్గొన్నారు.

## బైకును ఢీకొట్టిన బస్సు.. ఒకరికి గాయాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





బైకు ను బస్సు ఢీకొట్టిన ప్రమాదంలో ఒకరు తీవ్ర గాయాలైన ఘటన ఎడపల్లి మండలం జన్కంపేట్ గ్రామశివారులోని అశోక్ సాగర్ వద్ద ఆదివారం రాత్రి చోటుచేసుకుంది వివరాలిలా ఉన్నాయి. నిజామాబాద్ నుంచి బోధన్ వైపు వెళ్తున్న బోధన్ డిపోకు చెందిన ఏపీ 29జడ్ 3301నెంబరుగల బస్సు జాన్కంపేట్ నుండి నిజామాబాదు వైపు వెళ్తున్న బైకును ఢీకొట్టడంతో బైక్ పై ఉన్న జాన్కంపేట్ గ్రామానికి చెందిన అఖిల్ గౌడ్ అనే యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో గాయపడ్డ క్షతగాత్రున్ని హుటాహుటిన 108లో నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. అయితే ప్రమాదఘటన చోటుచేసుకొన్న తర్వాత ఘటనా స్థలం నుండి బస్సుతో పాటు డ్రైవర్ పారిపోయాడు. ఘటనా సమాచారం అందుకొన్న 6వ టౌన్ పోలీసులు సమాచారం సేకరించారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ యువత పోటీ చేయాలి

- స్థానిక ఎన్నికల్లో బీసీ'లకు 42% రిజర్వేషన్స్ కల్పించాలి
- బీసీ కులాలకు "మెపా" మద్దతుగా ఉంటుంది
- రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- పులి దేవేందర్ ముదిరాజ్ మెపా వ్యవస్థాపక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పొన్నం రాజు ముదిరాజ్ మెపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు

టైమ్స్ ఆఫ్ వార్త, ములుగు జిల్లా ప్రతినిధి :




ములుగు జిల్లా కేంద్రంలోని మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) జిల్లా కార్యాలయంలో మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు పొన్నం రాజు ముదిరాజ్ విచ్చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్ యువత అత్యధికంగా స్థానాల్లో పోటీ చేసి జాతి గౌరవాన్ని, మన సత్తాను చూపించాలని తెలియజేస్తూ, సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు ఇచ్చిన 42% రిజర్వేషన్స్ ను, ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో స్థానిక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ కి ముదిరాజ్ సమాజం తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనాభా దామాషా ప్రకారం, "మేమెంతో ం మాకు అంత" వచ్చే విధంగా స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్ లకు అత్యధికంగా స్థానాల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలని, అలాగే స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్ కుటుంబ సభ్యులందరూ ఐక్యతతో ఉంటూ అత్యధికంగా స్థానాల్లో పోటీ చేయాలని, బీసీ కులాల అందరికీ మెపా మద్దతుగా ఉంటుందని తెలియజేశారు, ముదిరాజ్ లకు, ముఖ్యంగా బీసీ' లకు ద్రోహం చేసే పార్టీలకు రానున్న స్థానిక ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్, రాజేందర్ ముదిరాజ్, కౌశిక్ ముదిరాజ్, కిరణ్ ముదిరాజ్, వంశీ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, మహేందర్ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, సలేందర్ ముదిరాజ్, రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.కృష్ణయ్య దీక్షకు మద్దతుగా చలో హైదరాబాద్

తోటకూరి శ్రీకాంత్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త, ములుగు జిల్లా ప్రతినిధి :



25న ఆర్.కృష్ణన్న చేస్తున్న సత్యాగ్రహ దీక్షకు మద్దతుగా ఛలో హైదరాబాద్ 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలి. లేకపోతే యుద్ధమేనని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు ఎట్టి పరిస్థితులలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూ ఎన్నికలకు వెళ్లాలని ఈ నెల 25న బి.సి సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణన్న సత్యాగ్రహ దీక్ష చేస్తానని నిర్ణయించిన ందున కృష్ణన్న దీక్షకు మద్దతుగా చలో హైదరాబాద్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ వైఖరితో కాకుండా సామరస్య పూర్వకంగా చర్చలు జరపాలి. అసలు దీనికి పద్ధతి ఏమిటి రాష్ట్రప్రభుత్వం మొదట తనకున్న పూర్తి అధికారం వినియోగించి చివరగా కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకోవాలి. 42 శాతం రిజర్వేషన్లు సాదించడానికి ప్రభుత్వం పై వత్తిడి పెంచడానికి ఈ నెల 25న కృష్ణయ్య హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద సత్యాగ్రహ దీక్ష జరపాలని నిర్ణయించారు. దీనికి అన్ని కుల సంఘాలు మద్దతు ఇవ్వాలని కోరారు.

## మండప నిర్వాహకులు పోలీస్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బోధన్ పట్టణంలో ఉత్సవ నిర్వాహకులు పోలీస్ శాఖ రూపొందించిన ప్రత్యేక పోర్టల్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ సూచించారు. ఆదివారం ఓ ప్రకటనలో ఆయన తెలిపారు. పట్టణంలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసేవారు ముందస్తు అనుమతి తీసుకుంటే మానిటరింగ్ చేయడం సులభం అవుతుందన్నారు. కావునా ప్రతి మండప నిర్వాహకులు పోలీస్ పోర్టల్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. నమోదు వివరాల ప్రకారం పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామ న్నారు. సందేహాలు ఏమైనా ఉంటే పట్టణ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని సూచించారు.

## రహదారులకు మరమ్మత్తులు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణం లోని షర్బత్ కెనాల్ కల్వర్ట్ మరమ్మత్తుల సందర్భంగా వాహనాలను ఇతర మార్గాల ద్వారా మళ్లీస్తున్నారు. బస్ డిపో వెనుక సరస్వతి నగర్ రహదారి గుండా వాహనాలను మళ్లీస్తున్నారు. ఆ రహదారి గుంతలతో బురదామయంగా మారడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బురద మాయంగామారిన రహదారుల మరమ్మత్తు పనులను మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ చేపట్టారు. వారి వెంట ఏఈ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శరత్ రెడ్డి ఉన్నారు.

## యధావిధిగా తిరిగి ప్రారంభించబడిన నాగులవంచ రైల్వే స్టేషన్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



ఆదివారం నాడు నాగులవంచ రైల్వే స్టేషన్ యందు నూతనంగా రైల్వే టికెట్ కౌంటర్ ను ఖమ్మం రైల్వే కమర్షియల్ సూపర్వైజర్ శ్రీనివాసులు ప్రారంభించారు. చుట్టుపక్కల గ్రామాలైన పాతర్లపాడు, నాగులవంచ, రైల్వే కాలనీ, రామాపురం తదితర గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు కూలీలు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికులు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని టిక్కెట్లు తీసుకోవడం జరిగింది .నాగులవంచ స్టేషన్ రద్దును ఉపసంహరించుకొని యధావిధిగా స్టేషన్ కొనసాగింపునకు ఉత్తర్వులు ఇచ్చిన చీఫ్ కమర్షియల్ మేనేజర్ కి, రైల్వే అధికారులకుకృతజ్ఞతలు తెలపడం జరిగింది. అలాగే ప్రతిరోజు వివిధ పనుల నిమిత్తం వెళ్లేటువంటి ప్రయాణికులు తప్పనిసరిగా టిక్కెట్లు తీసుకొని వెళ్లవలసిందిగా అభ్యర్థించినారు. విజయవాడ, ఎర్రుపాలెం,మధిర, బోనకల్, చింతకాని ,ఖమ్మం ,డోర్నకల్ కొత్తగూడెం తదితర ప్రాంతాలకు వెళ్ళేటటువంటి వారు తప్పనిసరిగా టికెట్లు తీసుకొని రైల్వే కి ఆదాయాన్ని పెంచి నాగులవంచ స్టేషన్నుకాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని వారు తెలిపారు. స్టేషన్ కొనసాగటానికి పెద్ద ఎత్తున వివిధ గ్రామాల నుంచి వచ్చి నిరసన తెలిపిన తో పాటు నిరసన తెలిపిన వివిధ గ్రామాల ప్రజలకు మరియు స్టేషన్ యొక్క అవశ్యకతను మీడియా ద్వారా ఉన్నత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వచ్చిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాతర్లపాడు మాజీ ఎంపీటీసీ బి ప్రసాద్ రావు ,మాజీ ఉపసర్పంచ్ తేలుకుంట్ల శ్రీనివాసరావు, నాగులవంచ మాజీ సర్పంచ్ ఆలస్యంనాగమణి ,రామాపురం మాజీ సర్పంచ్ తొండపు వేణు,రైల్వే కాలనీ మాజీ సర్పంచి పరిటాల ఎలమంద ,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్,కాంగ్రెస్ నాయకులుఆలస్యం బసవయ్య, టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ , మండల మండల బిజెపి నాయకులు, కొండ గోపి ,మద్దినేని వెంకటేశ్వరరావు, నాగులవంచ కాంగ్రెస్ నాయకులు వెచ్చ మంగపతి రావు ,టిఆర్ఎస్ నాయకులు కొల్లి బాబు ,రైల్వే కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంపల్లి శేషయ్య,రైల్వే కాలనీటిఆర్ఎస్ నాయకులు కోప్పూరి నవీన్, స్పైరో అధ్యక్షులు శ్యాం ప్రసాద్,
నాగులవంచ ,పాతర్లపాడు గ్రామస్తులు పెద్దలు బొర్రా శేషగిరిరావు, మద్దినేని నాగేశ్వరరావు ,తాళ్లూరు రాము, కరణం తిరుమలరావు, గుత్తా రామారావు, కంచుమర్తి గోవర్ధన్ ,దామాల రవి, నాగులవంచ కాలనీ గ్రామస్తులు ఆలస్యం నరేష్, బోడ లక్ష్మణ్, జగజ్జివన్ రావు, ప్రభుత్వ ఉపాధ్యాయులు నాగుల్ మీరా ,ఇమ్మడిశెట్టి నారాయణరావు,గొట్టుముక్కల వెంకటేశ్వర్లు,కొత్త మాస్ నరేష్, పాతర్లపాడు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎమ్ఎస్ జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారతీయ గ్రామీణ కర్మాచారి సంగ్ నిజామాబాద్ డివిజన్ మొదటి మహా సభ ఆర్ ఎస్ ఎస్ భవన్ నిజామాబాద్ లో ఘనంగా జరిగింది. ఇందులో బీ ఎమ్ ఎస్ గ్రూప్ - సీ తెలంగాణ కార్యదర్శి లక్ష్మీ నారాయణ, అధ్యక్షుడు ఎం. కిశోర్, అసిస్టెంట్ సర్కిల్ సెక్రెటరీ టీ. లింబాద్రి, అసిస్టెంట్ ప్రెసిడెంట్ కే. శ్రీనివాస్, డివిజనల్ సెక్రటరీ బీ. సాయ రెడ్డి, జి డి ఎస్ సర్కిల్ సెక్రెటరీ వినయ్ సుధీర్, బీ ఎమ్ ఎస్ జిల్లా అధ్యక్షుడు స్వామి కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షునిగా బి. చంద్రశేఖర్, కార్యదర్శిగా కే. వేణు గోపాల్, కోశాధికారిగా దేవరాజులను ఎన్నుకున్నారు.

## గుంటలు పూడ్చిన టిఆర్ఎస్ నాయకుడు.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని రైల్వే కాలనీకి చెందిన టిఆర్ఎస్ నాయకుడు కోప్పూరినవీన్ ఇటీవల భారీ వర్షాల వలన దెబ్బతిన్న బండి రేవు ప్రాంతంలో మరియు జగ్గమ్మ సెంటర్లో గుంటలను తన జెసిపి ,ట్రాక్టర్ తో మట్టిని పోసి తాత్కాలిక మరమ్మతులు చేసినారు. అతన్ని పలువురు అభినందించారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
18-08-2025
6

# బీజేపీ జిల్లా కార్యదర్శిగా కళ్యాణి దుర్గాప్రసాద్ నియామకం..

### హర్షం వ్యక్తం చేసిన దుర్గాప్రసాద్..

### జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తా..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీకి చెందిన సీనియర్ నాయకులు కళ్యాణి దుర్గాప్రసాద్ రంగారెడ్డి అర్బన్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఎన్నో ఏళ్లుగా వివిధ రూపాల్లో పార్టీకి, జిల్లా ప్రజలకు విశేష స్థాయిలో సేవలందిస్తున్న దుర్గాప్రసాద్ ను జిల్లా కార్యదర్శిగా నియమించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా పని చేస్తూ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరిని కలుపుకుని ముందుకు సాగుతానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా పని చేయాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శిగా నియమితులైన దుర్గాప్రసాద్ ను పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు...



# ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన నెల్లూరిశ్రీను, శ్రావణి దంపతుల ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది.కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ ఆలస్యం నాగమణి, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్చావా అరుణ్ కుమార్,వివిధ రాజకీయ పార్టీల నాయకులుఆలస్యం బసవయ్య ,ఆలస్యం రవి,సామినేని బాబురావు ,ముత్తినేని వెంకటేశ్వరరావు, తోటకూరి వెంకట నరసయ్య, ఎల్లంపల్లి చిన్న అప్పారావు,వెచ్చమంగపతి రావు,అంబటి లచ్చయ్య,ఏటుకూరి రవి, సామినేని అప్పారావు,కొమ్మినేని వెంకటేశ్వరరావు ,గౌతమ్,శ్రీజ ,చావా శ్రీనివాసరావు, రమేష్,అంబటి రాంబాబు,అంబటి సత్యనారాయణ, బోడిపూడి కిరణ్, నెల్లూరి ఆనందరావు, నెల్లూరు రమేష్ , ఎల్లంపల్లి సీతారామయ్య,అంబటి పిచ్చారావు, ఎనిశెట్టి కృష్ణారావు ,ఇమ్మడి శెట్టి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి జాతర

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

బొప్పారం గ్రామ మాదిగపల్లెలో ముత్యాలమ్మ తల్లి జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించిన గ్రామ మాజీ సర్పంచ్ చిర్ర నాగేశ్వరావు, చిర్రలక్ష్మయ్య, చిర్రా వెంకటేశ్వర్లు, చిర్రజాను, తడికమల్ల రామకృష్ణ (డీలర్) పిల్లలు ,పెద్దలు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### రావినూతల సొసైటీ చైర్మన్ మైనేని నారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త-బోనకల్

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రావినూతల సొసైటీ చైర్మన్ మైనేని నారాయణ, ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, వైద్య, ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి, ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ సీజన్ లో మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వర్షాలు కురుస్తున్నందున, సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది, కాబట్టి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. దోమల నివారణ అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి అలాగే



ప్రజలు కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, వేడి ఆహారాన్ని తీసుకోవాలని, నీటినిల్వలు లేకుండా చూసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు.

# బోనమెత్తిన బోనకల్ మహిళలు

### ప్రజలందరినీ చల్లంగా చూడాలని, పంటలు బాగా పండాలని

### బీపీ నాయక్ ప్రత్యేక పూజలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



శ్రావణ మాసం సందర్భంగా పల్లెల్లో బోనాల సందడి మొదలైంది. గ్రామల్లో పండుగ వాతావరణం ఉట్టిపడుతోంది. బోనకల్ గ్రామంలో ఆదివారం గ్రామ దేవత ముత్యాలమ్మ బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు భారీగా క్యూ కడుతూ ఎంతో శ్రద్ధ అసక్తుల్లతో బొడ్రాయి దేవత, తిరుపతమ్మ తల్లి, శ్రీ కృష్ణ భగవాన్ ను దర్శిస్తూ ముత్యాలమ్మ గుడికి బోనాలతో చేరుకున్నారు. అనంతరం పూనకాలు, డప్పు చప్పుళ్ల నడుమ మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయాలకు వెళ్లి ప్రదక్షిణలు చేశారు. అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. ఉదయం అమ్మవారికి రాష్ట్ర కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు చేశారు. బీపీ నాయక్ తనయ ఇషిక పరమేశ్వరన్ బోనమెత్తి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సతీ సమేతంగా నైవేద్యం సమర్పించి చల్లంగా చూడాలని, పంటలు బాగా పండాలని బీపీ నాయక్ వేడుకున్నారు.

# ఘనంగా వెంకట రాజిరెడ్డి జన్మదిన వేడుకలు..

### శుభాకాంక్షలు తెలిపిన బాల్య స్నేహితులు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

సిద్దిపేట జిల్లా, నంగునూరు మండలం, నర్మెట్ట గ్రామంలో చల్లారం వెంకట రాజిరెడ్డి జన్మదిన వేడుకలు క్రైమ్ మిర్రర్ దినపత్రిక విలేఖరి పంతం వెంకటేశ్వర్లు, ఎండి రజాక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గత 25 సంవత్సరాల క్రితం ఒకే పాఠశాలలో విద్యను అభ్యసించి వేరు వేరు ప్రాంతాలలో విధులు నిర్వహిస్తూ, వెంకట్ రాజిరెడ్డి జన్మదినం సందర్భంగా వారు చదువుకున్న పాఠశాలలో బాల్య మిత్రులందరికీ కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని, ఆ భగవంతుని వేడుకున్నారు. జన్మదినం సందర్భంగా బాల్య మిత్రులందరము కలవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు. వేరువేరు ప్రాంతాలలో ఉన్న కనీసం సంవత్సరానికి ఒకసారి అందరూ కలిసి సాధక బాధకాలు, కష్టసుఖాలు తెలుసుకోవచ్చునని అన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా మిత్రులందరికీ వారికి సహాయపడవచ్చు అని అన్నారు. గతంలో అనారోగ్య కారణంగా ఒక మిత్రుడు పరమపదిస్తే పదవ తరగతి చదువుకున్న వారందరూ స్పందించి అతని కుటుంబ సభ్యులకు ఆదుకునే ప్రయత్నం చేసామని అన్నారు. ఈ పుట్టినరోజు వేడుకలో సురేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, రవీందర్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు...




# చదవడం ఇష్టం లేక.. యువకుడి ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



చదువుకోవడం ఇష్టం లేక మనస్థాపంతో ఓ యువకుడు ఉరివేసుకొని ఇంట్లో ఆత్మహత్య చేసుకున్న ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని అక్షయ ఎంక్లేవ్ లో చోటు చేసుకుంది. బాలానగర్ సీఐ నర్సింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ కు చెందిన సంతోష్ రామ్ జీవనోపాధి కోసం హైదరాబాద్ వచ్చి బాలానగర్ లో స్థిరపడ్డాడు. ఆయనకు ముగ్గురు సంతానం. మూడవ కుమారుడు సూరజ్ కుమార్ (19) పదో తరగతి పూర్తిచేశాడు. సూరజ్ కు చదువుకోవడం అంతగా ఇష్టం లేకపోవడంతో గత కొద్ది రోజులుగా తల్లిదండ్రులకు చదువుకోనని, ఏదైనా ఉద్యోగం చేస్తానని చెప్పాడు. తండ్రి మంచిగా చదువుకోవాలని కొడుకుని బతిమిలాడాడు వినకపోవడంతో మందలించాడు. దీంతో మనస్తపం చెందిన సూరజ్ ఇంట్లో ఎవరు లేని సమయంలో చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తండ్రి ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు...

# తీజ్ పండగ ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మియాపూర్ డివిజన్ నడిగడ్డ తండాలో తీజ్ పండగ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సంప్రదాయ నృత్యాలతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి స్వాగతం పలికారు.. వారికి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు..



# రైల్వే కమర్షియల్ సూపర్వైజర్కు వినతి పత్రం సమర్పించిన వివిధ గ్రామాల ప్రజలు.

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



నాగులవంచ రైల్వేస్టేషన్లో రాత్రి కరెంటు సౌకర్యం కల్పించాలని, రాత్రి ప్యాసింజర్ మరియు ఉదయం 6:30 గంటలకు వచ్చే ప్యాసింజర్ని కూడా పునరుద్ధరించాలని, స్టేషన్కు బుకింగ్ క్లర్క్ ని నియమించాలని కోరుతూ కమర్షియల్ ఇన్స్పెక్టర్ ఖమ్మం వారికి నాగులవంచ, పాతర్లపాడు, రైల్వే కాలనీ, రామాపురం ,సీతంపేట,పాతర్లపాడు కాలనీ గ్రామాల ప్రజలువినతి పత్రం అందజేయడం జరిగింది . కార్యక్రమంలో పాతర్లపాడు మాజీ ఎంపీటీసీ బి ప్రసాద్ రావు ,మాజీ ఉపసర్పంచ్ తేలుకుంట్ల శ్రీనివాసరావు, నాగులవంచ మాజీ సర్పంచ్ ఆలస్యంనాగమణి ,రామాపురం మాజీ సర్పంచ్ తొండపు వేణు,రైల్వే కాలనీ మాజీ సర్పంచి పరిటాల ఎలమంద ,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్,కాంగ్రెస్ నాయకులుఆలస్యం బసవయ్య, టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ , మండల మండల బిజెపి నాయకులు, కొండ గోపి ,మద్దినేని వెంకటేశ్వరరావు, నాగులవంచ కాంగ్రెస్ నాయకులు వెచ్చ మంగపతి రావు ,టిఆర్ఎస్ నాయకులు కొల్లి బాబు ,రైల్వే కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంపల్లి శేషయ్య,టిఆర్ఎస్ నాయకులు కోప్పూరి నవీన్, స్వైరో అధ్యక్షులు శ్యాం ప్రసాద్, నాగులవంచ ,పాతర్లపాడు గ్రామస్తులు పెద్దలు బొర్రా శేషగిరిరావు, మద్దినేని నాగేశ్వరరావు ,తాళ్లూరు రాము, కరణం తిరుమలరావు, గుత్తా రామారావు, కంచుమర్తి గోవర్ధన్ ,దామాల రవి, నాగులవంచ కాలనీ గ్రామస్తులు ఆలస్యం నరేష్, బోడ లక్ష్మణ్, జగజ్జీవన్ రావు, ప్రభుత్వ ఉపాధ్యాయులు నాగుల్ మీరా ,ఇమ్మడిశెట్టి నారాయణరావు,గొట్టుముక్కల వెంకటేశ్వర్లు,కొత్త మాస్ నరేష్, పాతర్లపాడు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గోడ గడియారాలు పంపిణీ.

నాగులవంచ గ్రామంలో బట్టి విక్రమార్క గోడ గడియారాలు పంపిణీ కార్యక్రమంలో చింతకానిమండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ అంబటి వెంకటేశ్వరరావు , నాగులవంచ గ్రామ శాఖ అధ్యక్షులు కంభం వీరభద్రం, ఆలస్యం నాగమణి,ఆలస్యం బసవయ్య ,హెచ్చ మంగపతి ముత్తినేని వెంకటేశ్వర్లు ఎల్లంపల్లి అప్పారావు , బైరువెంకటేశ్వర్లు. యూత్ కాంగ్రెస్ లీడర్ కాసాని బాల కుమార్ గౌడ్,ఎస్ గోపయ్య,మంద గోవిందు. కాంగ్రెస్ సభ్యులు మంద భాస్కర్,బైరు రామ్మూర్తి, అనగాని శ్రీను, తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కాలేజీ ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఇరుగు లెనినా

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మధిర మండలం వంగవీడు గ్రామానికి చెందిన ఇరుగు కవిత పుల్లారావు ( ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ ) కుమార్తె ఇరుగు లెనినా మహాత్మ జ్యోతిబా పూలే బాలికల గురుకుల కళాశాల( ముసలిమడుగు) మధిర నందు ఇంటర్మీడియట్ చదువుతూ గత సంవత్సరం నిర్వహించిన ఫస్ట్ ఇయర్ ఫలితాలలో బైపీసీ విభాగంలో కాలేజీ ఫస్ట్ ర్యాంక్ సాధించినందుకు గాను 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కాలేజీ ప్రిన్సిపల్ చేతుల మీదుగా షీల్డ్ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మొదటి ర్యాంక్ సాధించిన లెనినా ను కాలేజీ లెక్చరర్లు తన తోటి విద్యార్థినిలు తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

# రావినూతలలో బోనమెత్తిన మహిళలు

### భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పణ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



శ్రావణమాసం సందర్భంగా పల్లెల్లో బోనాల సందడి మొదలైంది గ్రామాలలో పండుగ వాతావరణం ఒట్టిపడుతుంది పలు గ్రామాల్లో ఆదివారం గ్రామ దేవత ముత్యాలమ్మ బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు మహిళలు భారీగా క్యూ కట్టి ఎంతో భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ గుడికి బోనాలతో చేరుకున్నారు అనంతరం పూనకాలు డప్పు చప్పుడుల మధ్య మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయాలకు వెళ్లి ప్రదక్షిణలు చేశారు అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి గ్రామం సుభిక్షంగా ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంటలు రైతులకు లాభాలు చేకూరేలా ఆ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
18-08-2025


# సింగూరు డ్యామ్‌కు మోగిన డేంజర్ బెల్స్ : కేటీఆర్



**హైదరాబాద్, ఆగస్టు:** సింగూరు డ్యామ్ అత్యంత ప్రమాదకరస్థితిలో ఉన్నదని, దీనిపై తక్షణం స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) హెచ్చరించిన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. మొన్న జూరాల ప్రాజెక్టుకు ప్రమాదఘంటికలు.. నిన్న మం జీరా బ్యారేజీకి పొంచి ఉన్న ముప్పు.. నేడు సింగూరు డ్యామ్‌కు డేంజర్ బెల్స్ మోగాయని కేటీఆర్ పేర్కొన్నారు.ఇతర ప్రాజెక్టులకు రిపేర్లు వస్తే తప్పులేదనట్టు ఫోజులు కొట్టే కాంగ్రెస్, బీజేపీ నేతలు.. కాళేశ్వరంపై మాత్రం బురదజల్లడం.. వాళ్ల దిగజారుడుతనానికి నిదర్శనం అని మండిపడ్డారు. ప్రాజెక్టులు కట్టాక రిపేర్లు వస్తుంటాయనే విషయాన్ని మభ్యపెట్టి కేవలం మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పిల్లర్లను బూచిగా చూపించి కమిషన్ల పేరిట కక్షగట్టడం అత్యంత దుర్మార్గం అని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్టులోని 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడంతోపాటు బలహీనంగా ఉన్న ఇతర గేట్ల రోప్ లను అలాగే గాలికొదిలేస్తే ప్రాజెక్టు నిలుస్తుందా ? హైదరాబాద్ జంటనగరాలకు మంచినీరు అందించే మంజీరా బ్యారేజీకి ప్రమాదం పొంచి ఉందని స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ నిపుణుల బృందం చేసిన హెచ్చరికపై సోయిలేకపోతే మంజీరాకు మనుగడ ఉంటుందా ? ఇవాళ సింగూరు డ్యామ్‌కు కూడా డేంజర్ బెల్స్ మోగుతున్నాయని అదే NDSA హెచ్చరికను కూడా అలాగే పెడచెవిన పెట్టి ప్రాజెక్టు భవితవ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తారా ? అని కేటీఆర్ ప్రశ్నించారు.జూరాలకు, మంజీరాకు, సింగూరుకు ఒక న్యాయం.. మేడిగడ్డ బ్యారేజీకి మాత్రం మరో న్యాయం అంటే నాలుగు కోట్ల ప్రజలు ఊరుకోరు. అన్ని ప్రాజెక్టులకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేయాల్సిందే. ప్రజలు సాగు, తాగునీటి గోస తీర్చే ఏ ప్రాజెక్టునైనా కంటికి రెప్పలా కాపాడాల్సిందే..!! అని కేటీఆర్ పేర్కొన్నారు.

## హిమాచల్ ప్రదేశ్‌లో క్లౌడ్‌బరస్ట్..

- వరదలకు కొట్టుకుపోయిన వంతెనలు.. 300కిపైగా రోడ్లు మూసివేత



**న్యూఢిల్లీ, ఆగస్టు:** హిల్ స్టేట్ హిమాచల్ ప్రదేశ్‌ను మరోసారి భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. కొండ ప్రాంతంలో క్లౌడ్‌బరస్ట్ కారణంగా కుండపోత వర్షం కురిసింది. ఈ వర్షం కారణంగా సంభవించిన వరదలు విధ్వంసం సృష్టించాయి. అనేక వంతెనలు కొట్టుకుపోయాయి. రోడ్లు ధ్వం సమయ్యా యి.సిమ్లా, లాహౌల్, స్పితి జిల్లాల్లో అనేక వంతెనలు కొట్టుకుపో యాయి. రాష్ట్రం అంతటా రెండు జాతీయ రహదారులు సహా 300కిపైగా రోడ్లను అధికారులు మూసివేశారు (Roads Closed). గన్వి రావైన్‌లో తాజా వరదలకు ఓ పోలీసు పోస్ట్ కూడా కొట్టుకుపోయింది. అయితే, ఈ విపత్తులో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. లాహౌల్, స్పితి జిల్లాలోని మాయాడ్‌లోయలో గలకార్పట్, చాగుంట్, ఉద్గోస్ నాలాలో మేఘావృతం కారణంగా సంభ వించిన వరదల కారణం గా మరో రెండు వంతెనలు కొట్టుకుపోయినట్లు అధికారులు తెలిపారు. కార్పట్ గ్రామానికి ప్రమాదం పొంచి ఉందని అధికారులు అలర్ట్ చేశారు. ఈ మేరకు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. భారీ వర్షాల కా రణంగా రాష్ట్రవ్యాప్తంగా రెండు జాతీయ రహదారులు సహా మొత్తం 325 రోడ్లను మూసివేసినట్లు అధికారులు తెలిపారు. స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ ప్రకారం.. మండి జిల్లాలో 179, కులు జిల్లాలో 71 రోడ్లు ఉన్నాయి.జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుండి రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు రూ.2,031 కోట్ల నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేశారు. ఇక వర్ష సంబంధిత ఘటనల్లో 126 మంది మరణించారు. దాదాపు 36 మంది గల్లంతయ్యారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 63 ఆకస్మిక వరదలు, 31 క్లౌడ్‌బరస్ట్‌లు, భారీగా కొండచరియలు విరిగిపడిన ఘటనలు 57 చోటు చేసుకున్నాయి.

## భూముల మార్కెట్ విలువ పెంపు, ఎక్కడ ఎంత..!!

**హైదరాబాద్, ఆగస్టు:** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం అమలుకు సిద్ధమైంది. రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువ పెంచాలని డిసైడ్ అ యింది. ముందుగా కోర్ అర్బన్ రీజియన్ (ఓఆర్ఆర్ లోపల) పరిధిలో భూముల మార్కెట్ విలువలు పెంచాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఆ తరువాత రాష్ట్ర వ్యాప్తం గా అమలుకు సిద్దం అవుతోంది. ఈ మేరకు వచ్చే కేబినెట్ భేటీలో చర్చించి ఆమోద ముద్ర వేయనున్నారు. దీని పైన సీఎం రేవంత్ అధికారులకు మార్గనిర్దేశం చేసారు.కీలక ప్రతి పాదన ముఖ్యమంత్రి రేవంత మరో కీలక ప్రతి పాదన చేసారు. క్యాబినెట్ సమావేశంలో చర్చించిన తర్వాత భూముల విలువలను పెంచుదామని పేర్కొ న్నారు. తొలుత కోర్ అర్బన్ రీజియన్ (ఓఆర్ఆర్ లోపల) పరిధిలో భూముల మార్కెట్ విలువలు పెంచాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. కోర్ అర్బన్ పరిధిలో ఉన్న ప్రతి ప్రాంతం మీద సమగ్ర అధ్యయనం చేయాలని సూచించారు. ఎక్కడా ఇబ్బందికర పరిస్థితులు తలె త్తకుండా చూసుకోవాలని సీఎం రేవంత్ మార్గ నిర్దేశం చేసినట్లు సమా చారం. భూముల విలువల పెంపుపై జిల్లా కమిటీల నుంచి నివేదికలు వచ్చాక.. వాటిపై రాబోయే మంత్రివర్గ సమావేశంలో చర్చించి తుది నిర్ణ యం తీసుకోవాలని డిసైడ్ అయ్యారు. రెండు రెట్లు మేర విలువల పెం పును కోర్ అర్బన్ రీజియన్‌లో తొలుత అమలు చేసి, తర్వాత రాష్ట్రవ్యా ప్తంగా అమలుపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు ఇచ్చిన ప్రతిపాదనలపై సీఎం సుదీర్ఘంగా చర్చించారు. వ్యవసాయ భూముల విలువలు ఇప్పటికీ కోర్ అర్బన్ రీజియన్‌లో ఎకరా రూ.20 లక్షలు ఉందని.. బహిరంగ మార్కెట్‌లో మాత్రం ఎకరా రూ.10-20 కోట్ల మధ్య ఉందనే అంశం చర్చకు వచ్చినట్లు తెలిసింది.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్ట్.. తీవ్రంగా ఖండించిన కేటీఆర్



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సహా ఇతర నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. పోడు భూముల పట్టాల కోసం ఉద్యమిస్తున్న కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా దిందా రైతన్నలకు మద్దతుగా నిలిచినందుకు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సహా ఇతర నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని పేర్కొన్నారు.రైతుల చేతులకు సంకెళ్లు వేసి, వారి పక్షాన పోరాడుతున్న వారిని అక్రమంగా నిర్బంధించడం రేవంత్ ప్రభుత్వ గుండాగిరికి నిదర్శనం. పోడు రైతులను వేధించడం ఆపి, వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలి. కుట్రపూరిత అరెస్టులను మానుకుని కౌటాల పోలీసుల అదుపులో ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో సహా బీఆర్ఎస్ నాయకులను తక్షణమే విడుదల చేయాలి. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులపై కర్కశంగా విరుచుకుపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ పతనం దగ్గర్లోనే ఉంది అని కేటీఆర్ హెచ్చరించారు.

## మహిళల 3కే రన్ ప్రోగ్రాంలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్..

### రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా ఉంటుంది.. బండి రమేష్




**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్ బి డివిజన్ జేఎన్ టి యూ చౌరస్తా నుండి మలేషియా టౌన్షిప్ చౌరస్తా వరకు, హలో హైదరాబాద్ స్పోర్ట్స్ అండ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో జరిగిన మహిళల 3 కే రన్ ప్రోగ్రాంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్, ఈ సందర్భంగా బండిరమేష్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు చేనేత వస్త్రాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రోత్సాహం ఇస్తుందని చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరూ వాడాలని పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ గంధం రాజు గంధం పృధ్వి పిడికిటి గోపాల్ చౌదరి, కామినేని వాసు, రమణ, బీరం ఇంద్రారెడ్డి, పొన్నం రజిత, నాయకులు , తదితరులు పాల్గొన్నారు..

## వాహనదారులకు షాక్ ఇచ్చిన రవాణాశాఖ..

### భారీగా లైఫ్ ట్యాక్సుల పెంపు..!




**హైదరాబాద్, ఆగస్టు-:** వాహనదారులకు రవాణాశాఖ షాక్ ఇచ్చింది. కొత్తగా కొనుగోలు చేసే వాహనాల రిజిస్ట్రేషన్ లైఫ్ ట్యాక్స్ భారీగా పెంచింది. పెంచిన పన్ను నేటి (ఆగస్టు 14) నుంచి అమలులోకి రానున్నది. వ్యక్తిగత బైకులపై రవాణాశాఖ భారీగా లైఫ్ ట్యాక్స్‌ను టాక్స్‌ను పెంచింది. ద్విచక్ర వాహనాలు, కార్లకు సంబంధించిన లైఫ్ టాక్స్ స్లాబ్‌లను మార్చింది. అదే సమయంలో ఫ్యాన్సీ నంబర్లకు సంబంధించిన ఫీజులను సైతం రవాణాశాఖ పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ద్విచక్ర వాహనాలు రూ.లక్షలోపు (ఎక్స్‌షోరూం ధర) ఉన్న వాహనాలపై అదనపు భారం మోపకుండా కాస్త కనికరం చూపింది. లక్ష దాటిన బైక్స్‌లపై మాత్రం టాక్స్‌లు పెంచింది.రూ.50వేల లోపు వాహనాలకు పాత పన్ను 9శాతం ఉండగా.. కొత్త పన్ను సైతం 9శాతం ఉండనున్నది. రూ.50వేల నుంచి రూ.లక్షలోపు వాహనాలకు పాత పన్ను 12శాతాన్నే కొనసాగించింది. రూ.లక్ష దాటిన వాహనాలపై 3శాతం టాక్స్‌ను పెంచింది. పాత పన్ను విధానం ప్రకారం 12శాతం ఉండగా.. దీన్ని 15శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. రూ.2లక్షలపైగా ఉండే వాహనాలకు పాత పన్ను 12శాతం ఉండగా.. కొత్త పన్ను 15శాతానికి పెంచింది. అదే సమయంలో వ్యక్తిగత కార్ల లైఫ్ ట్యాక్స్‌ను సైతం రవాణాశాఖ భారీగా పెంచింది. రూ.10లక్షలలోపు వాహనాలకు ఎలాంటి ప్రభావం ఉండదు. పాత పన్నులనే కొనసాగించింది. రూ.20లక్షల్లోపు వాహనాలకు పాత పన్ను 17శాతం ఉండగా.. ఒకశాతం పెంచడంతో 18శాతానికి పెరిగింది. రూ.20లక్షలకుపైగా ఉండే వాహనాలకు పాత పన్ను 18శాతం ఉండగా.. కొత్త పన్ను 20శాతానికి పెంచింది.రూ.50లక్షలకుపైగా ఉండే కార్లకు పాత పన్ను 18శాతం ఉండగా.. కొత్త పన్నును 21శాతానికి పెంచుతూ ఆదేశాలు ఇచ్చింది. అదే సమయంలో ఫ్యాన్సీ నంబర్ల ఫీజులు సైతం పెరిగాయి. ఇంతకు ముందు ఐదుశ్లాబులు ఉండగా.. (రూ.50 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు) ఉండగా.. వీటిని ఏడు శ్లాబులు (రూ.1.50 లక్షలు, రూ.1 లక్ష, రూ.50 వేలు, రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.6 వేలు)గా మార్చింది. 9999 వంటి నంబర్లకు ప్రస్తుతం రూ.50వేలకుపైగా చెల్లించాల్సి ఉండగా.. ఇక ముందు రూ.1.50లక్షలు కోట్ చేయాల్సి ఉంటుంది. ఒక 1, 9 వంటి నంబర్లకు రూ.లక్ష.. ఇతర ప్రీమియం నంబర్లకు రూ.50వేల నుంచి రేట్లను నిర్ణయించింది.

## హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం.. వ్యక్తి అరెస్ట్



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో మరోసారి డ్రగ్స్ కలకలం సృష్టించాయి. 75 గ్రాముల ఎండీఎంఏ కలిగి ఉన్న ఓ వ్యక్తిని మధురానగర్ పోలీసులు అరెస్టు చేశారు. డ్రగ్స్ కలిగి ఉన్న వ్యక్తిని రజాక్‌గా పోలీసులు గుర్తిం చారు. ఇతను ఎల్లారెడ్డిగూడ ప్రాంతానికి చెందిన వ్యక్తి అని నిర్ధారించారు.రజాక్ ఎన్ని రోజుల నుంచి డ్రగ్స్ దందా కొనసాగిస్తున్నాడు..? ఎక్కడ్నుంచి కొనుగోలు చేస్తున్నాడు..? ఎవరెవరికి విక్రయించాడు అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. డ్రగ్స్ దందా కొనసాగిస్తున్న వారి పట్ల పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు.

## రెంజల్ మండలం దూపల్లిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు...






**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్**

నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం దూపల్లి గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా,మహిళలు శ్రీకృష్ణుడి విగ్రహాన్ని తలపై పెట్టుకుని, మంగళహారతులతో ఊరేగింపు నిర్వహించారు.ఈర్యాలీ యాదవ సంఘం అధ్యక్షుడు లింగయ్య యాదవ్ ఇంటి నుంచి హనుమాన్ మందిరం వరకు భజనలు చేసుకుంటూ సాగింది.అనంతరం, తిరిగి లింగయ్య యాదవ్ ఇంటికి చేరుకుని ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉట్టి కొట్టే కార్యక్రమంలో సుమారు 50మంది భక్తులు పాల్గొన్నారు.అనంతరం భక్తులందరికీ అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులు, గ్రామ పెద్దలు శ్రీకృష్ణుడిని కీర్తిస్తూ భజనలు, పాటలతో సందడి చేశారు.

## మన ఊరు-మన బడి నిధులు విడుదల చేయండి..

### సీఎం రేవంత్‌కు మండలి చైర్మన్ లేఖ



**హైదరాబాద్, ఆగస్టు**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేయాలని లేఖ ద్వారా సీఎంను గుత్తా సుఖేందర్ రెడ్డి కోరారు. బిల్లులు రాకపో వడంతో పనులు చేసిన కాంట్రాక్టర్లు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, తనని కలిసి వారి పరిస్థితిని వివరించుకున్నారని ఆయన చెప్పా రు.రాష్ట్రంలో మన ఊరు- మన బడి కార్యక్రమం కింద సివిల్ పనులు పూర్తయ్యాయని, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు దీనిని ధృవీకరిం చారని, రాష్ట్రం అంతటా మన ఊరు-మన బడి కార్యక్రమం కింద పూర్త యిన సివిల్ పనులకు పెండింగ్ బిల్లులు రూ.361.350 కోట్లు ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలని ఆయన లేఖలో పేర్కొన్నారు.రాష్ట్రంలోని చిన్న కాంట్రాక్టర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల (స్కూల్ పేరెంట్స్ కమిటీ) అవసరాలను తీర్చడం చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్య కాబట్టి, పెండింగ్‌లో ఉన్న రూ.361.350 కోట్ల బిల్లులను విడుదల చేయాలని కోరారు.

## తృటిలో తప్పిన ఘోర ప్రమాదం..

### 20 మంది ఉద్యోగస్థులు క్షేమం


**పాలమూరు :** జిల్లాలో ఘోర ప్రమాదం తృటిలో తప్పింది. ఈ ఘటనలో 20 మంది ఉద్యోగస్థులు క్షేమంగా బయటపడ్డారు. మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లి జాతీయ రహదారిపై జరిగిన వివరాలు ఇలా ఉన్నాయి . జాతీయ రహదారి నుంచి ఐటీ ఆఫీసు వెళ్లే మార్గంలో తెల్లవారుజామున నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి దివిటిపల్లి చెరువు అలుగు పారింది. ఒక్కసారిగా నీళ్లు రోడ్డు పైకి వచ్చాయి.ఉదయం అమర్‌రాజ బ్యాటరి కంపెనీ బస్ ఆ మార్గంలో వెళుతున్న సమయంలో ఒక్కసారిగా రోడ్డు కుంగి బస్సు ముందరి భాగం నీళ్లలో పడింది. ఆ సమయంలో దాదాపు 20 మంది ఉద్యోగస్థులుండగా ఎమర్జెన్సీ డోర్ ద్వారా సురక్షితంగా బయటపడ్డారు. కొందరికి చిన్నపాటి గాయాలు అయ్యాయి. వారిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గురువారం మధ్యాహ్నం క్రేన్ సహాయంతో బస్సును బయటకు తీశారు.




# సినిమా

## 'కూలీ' రికార్డుల మోత.. అమెరికాలో కలెక్షన్ల వర్షం..!

ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన తమిళ సూపర్ స్టార్ రజినీ కాంత్ 'కూలీ' చిత్రం నేడు ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అయింది. ఈ సినిమాను దర్శకుడు లోకేష్ కనగరాజ్ డైరెక్ట్ చేయగా ఈ సినిమా ఓవర్సీస్ బాక్సాఫీస్ దగ్గర ప్రభంజనం సృష్టించింది.నార్త్ అమెరికాలో ఈ చిత్రం అదిరిపోయే ప్రీమియర్ షో రెస్పాన్స్ దక్కించుకుంది. ఈ సినిమాను చూసేందుకు అభిమానులు థియేటర్లకు క్యూ కట్టారు. దీంతో ఈ చిత్రం ప్రీమియర్స్ ఏకంగా 3.04 మిలియన్ డాలర్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు మేకర్స్ వెల్లడించారు.ఇది తమిళ సినిమాల్లో హయ్యెస్ట్ ప్రీమియర్ కలెక్షన్స్ అని చిత్ర యూనిట్ తెలిపింది. రజినీ మేనియాతో బాక్సాఫీస్ ఊగిపో తుందని..ఇది కంటిన్యూ అయి సాలిడ్ వసూళ్లు రాబట్టడం ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.




## ఓటీటీలోకి బెస్ట్ క్రైమ్ థ్రిల్లర్..

ఈ రోజుల్లో ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో క్రైమ్ థ్రిల్లర్లకు చాలా మంచి ఆదరణ లభిస్తోంది. అందువల్లే ఓటీటీ సంస్థలు కూడా అలాంటి కథాంశాలపైనే ఎక్కువగా దృష్టి పెడుతున్నాయి. ఉత్కంఠభరితమైన కథాంశాలు, ఊహించని మలు పులు, సస్పెన్స్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నాయి. దీనిలో భాగంగానే ఓ క్రైమ్ థ్రిల్లర్ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ అవ్వడా నికి రెడీ అవుతోంది. థియేటర్లలో మంచి విజయాన్ని అందు కున్న "గుడ్ డే" సినిమా ఇప్పుడు ఓటీటీలో సందడి చేసేం దుకు సిద్ధమైంది. ఈ సినిమా ఆగస్టు 15 నుంచి సన్ నెక్ట్స్ ఓటీటీలో స్ట్రీమింగ్‌కు రానుంది. ఈ సినిమా కథ ఒక తాగు బోతు వ్యక్తి చుట్టూ తిరుగుతుంది. అతను ఒక క్రైమ్ ఇన్వెస్టిగేష న్‌లో ఎలా సహాయపడ్డాడు అనేది ఈ సినిమా ముఖ్య కథాం శం. పోర్ణా జేఎస్ మైఖేల్ అందించిన కథ, ఎన్. అరవిం దన్ దర్శకత్వం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. నటీన టులు, ఇతర వివరాలు: ఈ సినిమాలో పృథ్వీరాజ్ రామ లిం గం, మైనా నందిని, ఆదుకలం మురుగదాస్, కాళి వెంకట్, భగవతి పెరుమాళ్, వేళ రామమూర్తి వంటి నటులు కీలక పా త్రలు పోషించారు. గోవింద్ వసంత అందించిన సంగీతం సిని మాకి మరింత బలాన్ని ఇచ్చింది. విడుదల వివరాలు: ఈ ఏడాది జూన్ 27న థియేటర్లలో విడుదలైన "గుడ్ దే" సినిమా ప్రేక్షకు లను బాగా ఆకట్టుకుంది. ఇప్పుడు సన్ నెక్ట్స్ ఓటీటీ ప్రీమియం ద్వారా ఇంట్లో కూర్చొని ఈ థ్రిల్లర్‌ను ఎంజాయ్ చేయవచ్చు. క్రైమ్ థ్రిల్లర్స్‌ను ఇష్టపడేవారికి ఈ సినిమా మంచి ఎంపిక అవుతుంది.




## సైమా అవార్డ్ నామినేషన్‌లో అల్లు అరవింద్ హాట్ కామెంట్స్



టాలీవుడ్ దిగ్గజ నిర్మాత అల్లు అరవింద్ మరోసారి వార్తల్లో నిలిచారు. సైమా అవార్డుల నామినేషన్స్ ఈవెంట్‌లో పాల్గొన్న ఆయన కొన్ని ఆసక్తికర కామెంట్స్ చేశారు. ప్రతియేటా నిర్వ హించే సైమా అవార్డుల నామినేషన్ కార్యక్రమంలో నిర్మాత అల్లు అరవింద్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "తెలుగు సినిమాలకు జాతీయ గుర్తింపు లభిస్తుందని.. ఇప్పటివరకు తెలుగు సినిమాకు 7 జాతీయ అవార్డులు లభించాయని.. ఇది మనందరికీ గర్వకారణమని.. అయితే, జాతీయ అవార్డులు లభించిన చిత్రాలను టాలీవుడ్ గుర్తించకపోయినా, సై మా వాళ్లు గుర్తించారని.. ఇండస్ట్రీలో ఎవరి కుంపటి వారిదే ఉందని.. అం దుకే ఎలాంటి మంచి పనులు చేయలేకపోతున్నామని" ఆయన అన్నారు.ఇలా అల్లు అరవింద్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. మరి ఈ కామెంట్స్ ఎలాంటి వివాదానికి దారి తీస్తాయో చూడాలి.

## 'కూలీ' రివ్యూ.. రజనీకాంత్ మాస్ యాక్షన్ అలరించిందా?





రజనీకాంత్ సినిమా అంటే హైప్ సర్వసాధారణం. దానికి తోడు 'కూలీ' సినిమాలో విలన్‌గా చేసింది నాగార్జున. వీరిద్దరితోపాటు అమీర్‌ఖాన్, ఉపేంద్ర స్పెషల్ ఎట్రాక్షన్. ఇక తలైవా సినిమా అంటే అనిరుథ్ ఏ రేంజ్‌లో రెచ్చిపోతాడో తెలిసిందే. ముఖ్యంగా బ్లాక్‌బస్టర్స్ ఖైదీ, విక్రమ్, లియోల తర్వాత లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో వచ్చిన సినిమా. అన్నింటినీ మించి రజనీకాంత్‌ని లోకేష్ కనకరాజ్ డైరెక్ట్ చేసిన తొలి సినిమా. ఈ కారణాలు చాలవా 'కూలీ'పై అంచనాలు ఆకాశంలో ఉండటానికి!? ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న 'కూలీ' ఈ గురువారం థియేటర్లలోకి అడుగుపెట్టాడు. మరి అందరి అంచనాలనూ 'కూలీ' నిజం చేశాడా? తలైవా ఖాతాలో హిట్ పడినట్టేనా? లోకేష్ కనకరాజ్ విజయయాత్ర కొనసాగుతున్నట్టేనా? ఈ ప్రశ్నలకు సమాధానం కావాలంటే ముందు కథలోకి వెళ్లాలి.

**కథ..** సైమన్(అక్కినేని నాగార్జున) పేరు మోసిన స్మగ్లర్. ఓ షిప్‌యార్డ్‌ని అడ్డాగా చేసుకొని తన కార్యకలాపాలు కొనసాగిస్తుంటాడు. స్మగ్లింగ్‌గూడ్స్, బంగారం ఇల్లీగల్‌గా ఎగుమతీ, దిగుమతులు అతని వృత్తి. అతని అనుంగు అనుచరుడు దయాళ్(సౌబిన్ షాహిర్). సైమన్ ఇల్లీగల్ యాక్టివిటీస్ అన్నీ ఇతని కనుసన్నల్లోనే జరుగుతుంటాయి. మహాక్రూరుడు. ఇదిలావుంటే.. మరణించిన జంతువుల క్రిమేషన్ కోసం రాజశేఖర్(సత్యరాజ్) ఓ ఎలక్ట్రిక్ ఛైర్‌ని తయారు చేస్తాడు. ఇలాంటి ఛైర్ కారణంగా మంచితోపాటు చెడు కూడా జరిగే అవకాశం ఉందంటూ ప్రభుత్వ ప్రతినిధులు అభిప్రాయపడతారు. దాంతో ఆ ఛైర్‌ని మార్కెట్‌లోకి తెచ్చేందుకు గవర్నమెంట్ పర్మిషన్ రాదు. తన శ్రమంతా వృధా అయిపోతుందనుకొని రాజశేఖర్ బాధ పడుతున్న సమయంలో అతనికి సైమన్ నుంచి కబురు వస్తుంది. తాను చంపిన శవాలను బూడిద చేసేందుకు ఆ ఛైర్ కావాలంటాడు సైమన్. సహకరించపోతే కూతు ళ్లను చంపుతానని బెదిరిస్తాడు. దాంతో కుటుంబం కోసం తప్పక సైమన్‌తో చేయి కలుపుతాడు రాజశేఖర్. సైమన్ చంపిన శవాలను ఆ కుర్చీ సహాయంతో బూడిద చేస్తుంటాడు. తన కుమార్తె ప్రీతి(శ్రుతిహాసన్) రాజ శేఖర్‌కు ఈ విషయంలో సహాయం చేస్తుంటుంది. ఇదిలావుంటే.. ఉన్నట్టుండి రాజశేఖర్ మరణిస్తాడు. ఆ మరణవార్త విన్న రాజశేఖర్ ప్రాణస్నేహితుడు దేవా(రజనీకాంత్) షాక్ అవుతాడు. రాజశేఖర్‌ది సహజ మరణం కాదని, అతన్ని కొట్టి చంపారని దేవాకు తెలుస్తుంది. అంతేకాక, రాజశేఖర్ కుమార్తెలు ముగ్గురూ కూడా ప్రమాదంలో ఉన్నారని దేవాకు తెలుస్తుంది. దాంతో తన స్నేహితుడి పిల్లలకు దేవా అండగా నిలుస్తాడు. అసలు రాజశేఖర్‌ని చంపిందెవరు? రాజశేఖర్ పిల్లల్ని దేవా ఎలా కాపాడాడు? అసలు ఈ దేవా ఎవరు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ.

**విశ్లేషణ..** ఒక సాధారణ కథా వస్తువుకు, చక్కని కథనాన్ని జోడించి, జనరంజకంగా చెప్పడానికి ప్రయత్నించాడు దర్శకుడు లోకేష్ కనకరాజ్. ప్రథమార్థం ఆడియన్స్ ముందు కొన్ని ప్రశ్నలుంచి, ద్వితీయార్థంలో ఆ చిక్కుముళ్లను ఒక్కొక్కటిగా విప్పుకుంటూ సినిమాను ముగించాడు. ఆ చిక్కుముళ్లను ఆసక్తికరంగా విప్పితే సినిమా హిట్. ఈ విషయంలో కొంతవరకూ మాత్రమే విజయం సాధించాడు లోకేష్ కనకరాజ్. అసలు రాజశేఖర్, దేవా ఎలా ఫ్రెండ్స్ అయ్యారు? వాళ్లిద్దరూ ఎలా విడిపోయారు? 30ఏండ్ల తర్వాత రాజశేఖర్ జీవితంలోకి దేవా రావడానికి గల కారణాలేంటి? ఇవన్నీ ఈ కథలో ఆసక్తికరమైన విషయాలు. రజనీకాంత్ క్యారెక్టరైజేషన్ నెక్ట్స్‌లెవల్లో డిజైన్ చేశారు లోకేష్. తనది కాని సమస్యలోకి ఎంటరై, ప్రమాదాలతో ఆడుకుంటూ.. రాజశేఖర్(సత్యరాజ్) కుమార్తెలను కాపాడుకుంటూ వెళ్తున్న దేవాను మనం ఫస్టాఫ్‌లో చూస్తాం. సెంకాడాఫ్‌కు వచ్చే సరికి అసలది తన సమస్యే అని తెలుస్తుంది. అదేంటనేది ఈ కథలో కీ పాయింట్. అయితే.. సినిమాలోని కొన్ని సన్నివేశాలు కృతకంగా అనిపిస్తాయి. మొత్తం సినిమా అయితే ఆకట్టుకునేలాగే ఉంది.

**నటీనటులు..** దేవాగా రజనీకాంత్ నటనకు అభిమానులు ఉద్రూతలూగిపోవడం ఖాయం. పవర్‌ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో మరోవైపు ఎమోషన్స్‌తో అదరగొట్టేశారు సూపర్‌స్టార్. ముఖ్యంగా ఫ్లాష్‌బ్యాక్ యాక్షన్ సీక్వెన్స్‌లో వింటేజ్ తలైవాను చూసి తమిళ జనం ఊగిపోవడం ఖాయం. ఇక విలన్ సైమన్‌గా నాగార్జున ఆకట్టుకున్నారు. ఆయన లుక్ కూడా ట్కస్టైలిష్‌గా బావుంది. తొలిసారి ప్రతినాయకుడిగా కనిపించిన నాగ్.. ఎలా చేస్తారా? అని అందరూ అనుకుంటున్న సమయంలో ఓ కొత్త విలనిజాన్ని సిల్వర్‌స్క్రీన్‌కి ప్రజెంట్ చేశారు నాగ్. ఇక అతిథి పాత్రల్లో కనిపించిన ఉపేంద్ర, ఆమిర్‌ఖాన్‌లు కూడా సినిమాకు ప్లస్ అయ్యారు. ఈ సినిమా కీలకమైన పాత్ర సౌబిన్ షాహిర్‌ది. నిజంగా తను అద్భుతంగా నటించారు. ఇక శ్రుతిహాసన్ ఇందులో చాలా ఇంపార్టెంట్ రోల్ చేశారు. సత్యరాజ్ కూడా ఉన్నంతలో మెరిపించారు. పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ సినిమాకు ఓ ఆకర్షణ.టెక్నికల్‌గా.. ఈ సినిమాకు కథనం ప్రధాన బలం. కథ విషయంలో ఇంకాస్త జాగ్రత్త పడితే బావుండేది అనిపించింది. మొత్తంగా దర్శకుడు లోకేష్ కనకరాజ్ సినిమాను జనం మెచ్చేలాగే తీశారు. ఇక అనిరుథ్ సంగీతం అదరహో అనిపించింది. కెమెరా వర్క్ కూడా చాలా బావుంది. సన్ పిక్చర్స్ ప్రొడక్షన్ వ్యాల్యూస్ అడుగడుగునా కనిపించింది. మొత్తంగా మాస్ సినిమాలను ఇష్టపడేవాళ్లకు, ముఖ్యంగా రజనీకాంత్ అభిమానులకు 'కూలీ' నచ్చుతుంది.

## 'వార్ 2'-ఆకట్టుకునే బ్రోమాన్స్ యాక్షన్ వార్




బాలీవుడ్ సహా టాలీవుడ్ నుంచి అవైటెడ్ గా ఉన్న భారీ మల్టీస్టారర్ చిత్రమే "వార్ 2". మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ అలాగే హృతిక్ రోషన్ ల కలయికలో చేసిన ఈ సినిమా నేడు గ్రాండ్ గా విడుదల అయ్యింది. ఇండియన్ రా ఏజెన్సీలో నిష్ణాతుడైన ఏజెంట్ కబీర్ (హృతిక్ రోషన్) ఒక కాంట్రాక్ట్ కిల్లర్ గా మారి హత్యలు చేస్తూ ఉంటాడు. ఈ క్రమంలో చైనా, బంగ్లాదేశ్, మయన్మార్, రష్యా, శ్రీలంక వంటి దేశాలు కొన్ని చేరి 'కలి' పేరిట భారత్ పతనాన్ని చూడలాని ప్లాన్ చేస్తారు. ఇందుకు కబీర్ సరైన వాడు అని మెషిన్ అప్పగిస్తారు. మరి భారత్ పట్ల అమితమైన ప్రేమ కలిగిన కబీర్ తన దేశానికే ద్రోహం చేసే పరిస్థితి వచ్చినప్పుడు తనని అడ్డుకోడానికి ఒక సరైన వ్యక్తి కావాలి అలా విక్రమ్ చలపతి (జూనియర్ ఎన్టీఆర్) రంగంలోకి దిగుతాడు. ఇక అక్కడ నుంచి కథ ఎలా మలుపు తిరిగింది. విక్రమ్, కబీర్ మధ్య సంబంధం ఏంటి? భారత్ ప్రధానికి కలి వల్ల పొంచి ఉన్న ముప్పును ఎవరు ఆపారు. ఈ క్రమంలో వింగ్ కమాండర్ కావ్య లుత్ర (కియార అద్వానీ) పాత్ర ఏంటి అనేవి తెలియాలి అంటే ఈ సినిమా చూసి తెలుసుకోవాలి. వార్ కానీ యశ్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ యాక్షన్ సినిమాల లవర్స్ కి వార్ 2 కూడా యాక్షన్ పరంగా ఒక క్రేజీ యాక్షన్ ట్రీట్ అందిస్తుంది అని చెప్పడంలో సందేహమే లేదు. సినిమా ఆరంభం నుంచే ఒకదాన్ని మించి మరొక యాక్షన్ సీక్వెన్స్ అంతకు మించిన టెక్నీకల్ వాల్యూస్ తో అదిరే లెవెల్లో కనిపిస్తాయి.అలాగే సినిమాలో పలు ట్విస్ట్ లు గాని టర్నింగ్ లు గాని మంచి సర్ప్రైజ్ చేస్తాయి. వీటితో పాటుగా అక్కడక్కడా మంచి ఎమోషనల్ సీన్ లు కూడా బాగున్నాయి. ఇక నటీనటులు విషయానికి వస్తే.. అందరి కళ్ళు ఇద్దరు హీరోస్ మీదే ఉన్నాయి. మరి అంచనాలుకి ఏమాత్రం తీసిపోని విధంగా ఇద్దరు హీరోస్ అదరగొట్టేశారు.ఇద్దరికీ ఉన్న డిఫరెంట్ మైండ్ సెట్ తో అందుకు తగ్గ బాడీ లాంగ్వేజ్ తో అదరగొట్టారు. అయితే వార్ 1 లో హృతిక్ ని చూసాం కానీ ఇందులో మాత్రం తారక్ సర్ప్రైజ్ అని చెప్పాల్సిందే. తన ఇంటెన్స్ నటన, యాటిట్యూడ్ తన ఫ్యాన్స్ కి ట్రీట్ ఇస్తాయి. జై లవకుశ లోని రావన్ లాంటి షేడ్స్, టెంపర్ లో దయా లాంటి లుక్స్ తో కలిపితే ఎలాంటి సాలిడ్ రోల్ వస్తుందో అలాంటి పెర్ఫామెన్స్ ని తను చేసాడు.ఇక అలాగే హృతిక్ తో క్లైమాక్స్ సీక్వెన్స్ లో ఫైట్స్ కానీ ఎమోషనల్ సీన్స్, ఇద్దరిపై బ్రోమాన్స్ సీన్స్ ఆకట్టుకుంటాయి. ఇక మరో హీరో హృతిక్ రోషన్ విషయానికి వస్తే మళ్లీ హృతిక్ తన మార్క్ ప్రెజెన్స్ తో ఇంప్రెస్ చేసారని చెప్పాలి. తన ఫ్యాన్స్ ఈ ఫ్రాంచైజ్ లో ఎలాగైతే కోరుకుంటున్నారో తను అదే రీతిలో కనిపించి మంచి ట్రీట్ అందించాడు. కొన్ని కొన్ని ఫ్రేమ్స్ లో తన స్క్రీన్ ప్రెజెన్స్ మరింత బాగుంది. అలాగే యాక్షన్ పార్ట్ కూడా అలవోకగా చేసేసాడు.వీటితో పాటుగా ఇద్దరు నడుమ అన్ని సన్నివేశాలు మొత్తం ఇంప్రెస్ చేస్తాయి. ఇంకా కియారా తన లిమిటెడ్ రోల్ బాగా చేసింది. ఫస్టాఫ్ లో మంచి యాక్షన్ సీన్స్ దక్కాయి. వీరితో పాటుగా అసుతోష్ రానా బాగా చేశారు. ఇక సర్ప్రైజ్ నటుడు అనీల్ కపూర్ కూడా బాగానే చేశారు. ఈ సినిమాలో స్ట్రాంగ్ ఎమోషనల్ ఎలిమెంట్స్ ని కోరుకునే వారు కొంచెం డిజప్పాయింట్ అవ్వొచ్చు. ముఖ్యంగా దేశ భక్తికి సంబంధించిన అంశాలు ఒకింత లోపించాయి. ఇద్దరు హీరోస్ నడుమ ఘర్షణ బాగానే ఉంది కాని అందుకు దోహదపడే పరిస్థితులు ఇంకాస్త బలంగా కనిపించి ఉంటే ఇంపాక్ట్ మరోలా ఉండి ఉండేది.అలాగే సినిమాలో మెయిన్ విలన్ కూడా వీక్ గా అనిపిస్తుంది. ఒక కనిపించని విలన్ తో యుద్ధం అంత రంజుగా అనిపించదు. ఇంకా సెకాండఫ్ లో కొంచెం మూమెంట్స్ డల్ అయ్యాయి. క్లైమాక్స్ కి వచ్చేవరకు కూడా కథనం సోసో గా సాగుతుంది. తర్వాత పికప్ అయ్యింది. ఇక కియార అద్వానీకి మరీ అంత స్కోప్ కనిపించలేదు. అనీల్ కపూర్ రోల్ కూడా మొదట్లో బానే అనిపిస్తుంది కానీ తర్వాత ఫోర్స్డ్ గా ఇరికించిన భావన కలుగక మానదు. అలాగే ఎన్టీఆర్ పాత్రని ఇంకా బాగా డిజైన్ చేయాల్సింది. ఒక రొటీన్ నెగిటివ్ టు పాజిటివ్ రోల్ గా తన పాత్ర ఇది వరకు చూసినట్టే అనిపిస్తుంది. ఇంకా అన్ని యాక్షన్ సీన్స్ పర్వాలేదు కానీ సెకండాఫ్ లో ఓ యాక్షన్ సీన్ మాత్రం చాలా సిల్లీగా అనిపిస్తుంది. హృతిక్ ని తారక్ ఛేజ్ చేసే ఆ సీక్వెన్స్ ఎందుకలా డిజైన్ చేశారో మేకర్స్ కే తెలియాలి. సినిమాలో నిర్మాణ విలువలు బాగున్నాయి. యాక్షన్ పార్ట్ వరకు భారీ మొత్తంలో ఖర్చు పెట్టారు. యాక్షన్ కొరియోగ్రఫీ, సినిమాటోగ్రఫీలు బాగున్నాయి. అలాగే ప్రీతం మ్యూజిక్ బాగా వర్క్ అయ్యింది. సినిమాలో ఎడిటింగ్ కొన్ని సన్నివేశాల్లో బాగా చేయాల్సింది.ఇక దర్శకుడు అయాన్ ముఖర్జీ విషయానికి వస్తే.. ఆదిత్య చోప్రా ఇచ్చిన కథకి డీసెంట్ కథనంతో బాగానే నడిపించారు అని చెప్పవచ్చు. ముఖ్యంగా ఇద్దరు హీరోస్ ని తను హ్యాండిల్ చేసిన విధానం చాలా బాగుంది. ఒకింత చెప్పాలంటే తారక్ విషయంలో మరింత జాగ్రత్త తీసుకున్నారు. తెలుగు ఆడియెన్స్, ఎన్టీఆర్ అభిమానులుని దృష్టిలో పెట్టుకొని డిజైన్ చేసిన సీన్స్ కానీ స్పెషల్ స్కోర్ కానీ ఇంప్రెస్ చేస్తాయి. అయితే మిగితా కథనంలో మాత్రం ఇంకా జాగ్రత్త పడాల్సింది. ఇంట్రెస్టింగ్ ట్విస్ట్ లు తర్వాత కథనం రొటీన్ ఫీల్ కలుగుతుంది. ముఖ్యంగా సెకాండాఫ్ లో కొంచెం కేర్ తీసుకోవాల్సింది. ఇక మొత్తంగా చూసినట్టు అయితే ఈ 'వార్ 2' ఇరు హీరోల లవర్స్ కి యాక్షన్ ప్యాక్డ్ ట్రీట్ అని చెప్పవచ్చు. కొంచెం కంటెంట్ పైన కూడా మరికాస్త దృష్టి పెట్టుంటే బాగుండేది. అయితే లాజిక్స్ తో పెద్దగా సంబంధం లేకుండా ఇరు హీరోల హోరాహోరీ వార్ సాలిడ్ యాక్షన్ ఎలిమెంట్స్ తో చూడాలి అనుకునేవారికి వార్ 2 డీసెంట్ గా అనిపిస్తుంది.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999